


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 18 మే 2025 పేజీలు 11


## రిజర్వాయర్ ప్రారంభం

- రాష్ట్ర అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తుంది - కిషన్ రెడ్డి
- 56 బస్తీల ప్రజల నీటి కష్టాలకు స్వస్తి - పొన్నం ప్రభాకర్





రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ లాంటి మహానగరం అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి కృషి చేయాల్సిన అవసరముంది ఈ మేరకు హైదరాబాద్‌తో పాటు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని ఎస్పీఆర్‌హిల్స్‌లో నిర్మితమైన వాటర్ రిజర్వాయర్‌ను రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి కిషన్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగు,సాగు నీరు సమస్య పరిష్కారానికి గత ప్రభుత్వాలు తీసుకున్న చర్యల కారణంగా కొంత ఉపశయనం కల్గినా తెలంగాణ రాష్ట్రంలో నీటి సమస్య ఎక్కువగా ఉంది. మిగతా 2లో

## మక్కాలో రాష్ట్ర అభివృద్ధికై ప్రార్థనలు చేయండి

### రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమంకోసం,అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను కల్పిస్తుందని,రాష్ట్ర అభివృద్ధిలో తెలంగాణ ముందుండేలా మక్కాలో ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. హజ్ యాత్ర ఎంతో మహా పుణ్యకార్యంవంటిందని,మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన చెప్పారు. శుక్రవారం రాత్రి నాంపల్లిలోని హజ్ హౌజ్‌వద్ద హజ్ యాత్ర మిగతా 2లో

### నిజాంపేట్ కార్పొరేషన్

## అభివృద్ధికి ప్రత్యేక చొరవ

నిజాంపేట్ మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిజాంపేట్ కార్పొరేషన్ అభివృాఎద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుని, మోడల్ కార్పొరేషన్ గా అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో మరింత మిగతా 2లో






# నిజాంపేట్ కార్పొరేషన్ అభివృద్ధికి ప్రత్యేక చొరవ

**మొదటి పేజి తరువాయి :**

అభివృద్ధి పరుస్తామని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శనివారం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్, 17వ డివిజన్ కౌసల్య కాలనీ, 18వ సాయి అనురాగ్, 20వ డివిజన్లలోని పూజిత ఎంక్లెవ్ కాలనీలలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పలు కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక కాలనీవాసులు, నూతన కాలనీల వాసులు కాలనీలలో నెలకొని ఉన్న భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్డు, వీధి దీపాలను, పొల్యూషన్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని అభివృాఎద్ధి పరచామన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కొత్తగా వెలుస్తున్న కాలనీలలో ప్రాధాన్యత క్రమంలో మౌలిక వసతులు కల్పించేందుకు కృాఎషి చేస్తామని అన్నారు. గత పదేళ్ల కాలంలో జరిగిన అభివృాఎద్ధిని చూసి 2023 ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజానీకానికి రుణపడి ఉంటానన్నారు. రాబోయే రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని మరింత అభివృాఎద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ, నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు ఆగం రాజు, బాలాజీ నాయక్, రాఘవేంద్రరావు, గాజుల సుజాత, మాజీ కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి సతీష్, మున్సిపల్ డిఈ యూనిస్, ఏఈ ప్రవీణ్, వాటర్ వర్క్స్ డీజీఎం చంద్ర మోహన్, మేనేజర్ సౌమ్య, శానిటేషన్ ఇన్స్పెక్టర్ సుకృాఎతా రెడ్డి, నిజాంపేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాశ్, నాయకులు బొర్రా చందు, ప్రదీప్, సాంబశివారెడ్డి, ఆయా కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మక్కాలో రాష్ట్ర అభివృద్ధికై ప్రార్ధనలు చేయండి

**మొదటి పేజి తరువాయి :**సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీతోకల్సి సి.ఎం. పాల్గొని, జెండా ఊపి ప్రత్యేకంగా హజ్ యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా సి.ఎం. రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ముస్లీంల పవిత్ర పుణ్య స్థలం అయిన మక్కా షరీఫ్ వెళ్ళేందుకు రాష్ట్ర ం నలుమూలలనుంచి వచ్చిన ముస్లీం సోదరులు హజ్ యాత్రకు వెళ్ళుతున్న ముస్లీం సోదరులకు ప్రత్యేకంగా శుభకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం హజ్ యాత్రకోసం ప్రత్యేకంగా మైనార్టీ సంక్షేమ శాఖద్వారా రూ. 4కోట్లు కేటాయించిందని,సోదరులందరి మక్కా షరీఫ్‌లో ప్రత్యేక ప్రార్ధనలు సులువుగా జరిగేలా అల్లా దీవెనలు ఉండాలన్నారు. హజ్ యాత్రకు వెళ్ళే ముస్లీంలందరు యోగక్షేమాలతో యాత్ర ముగించుకుని తిరిగి రావాలని ఆయన ఆకాంక్షించారు. హైదరాబాద్‌లోని ఓల్డ్ సిటీ కాదు,ఓరిజినల్ సిటీ అంటూ పాతబస్తీని అభివృద్ధి పరిచేందుకు రూ.200కోట్లతో మెట్రో రైలు మార్గం విస్తరణ పనులు చేపట్టామన్నారు. రాజీవ్ యువ శక్తి పథకంకింద నిరుద్యోగ ఏస్సీ,ఎస్టీ,బి.సి.,మైనార్టీ యువతకోసం రూ.6000ల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. రాజీవ్ యువ శక్తి పథకంకింద అర్హులైన ప్రతి ముస్లీం యువతకు రుణాలు అందించి,వారు ఆర్థికంగా బలోపేతం అయ్యేలా చేయూతని ఇస్తామన్నారు. 45వేల మంది మైనార్టీ యువత దరఖాస్తు చేసుకున్నారని,వారికి రుణాలు అందించేందుకు రూ.850కోట్లు కేటాయించమన్నారు. పేద ముస్లీం కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని, శంషాబాద్ ప్రాంతంలో మామిడిపల్లిలో రూ.20కోట్లతో హజ్ భవనాన్ని చేపడతామన్నారు. నాంపల్లిలో ఉన్న భవనాన్నికూడా రూ.20కోట్ల రూపాయలతో పనులు పూర్తి



చేయాలని అధికారులను ఆదేశించారు. తదుపరి ముస్లీం పెద్దలు,గురువులు హజ్ యాత్రను విజయవంతంగా కొనసాగాలని, తిరిగి రాష్ట్రానికి క్షేమంగా చేరుకోవాలంటూ ప్రత్యేకంగా ప్రార్ధనలు దువా చేశారు. హజ్ యాత్ర సందర్భ ంగా చేపట్టిన ఏర్పాట్లను ప్రభుత్వ యంత్రాంగాన్ని అభినందించారు. ఈ కార్యక్ర మంలో హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ,హజ్ కమిటీ చైర్మన్ ఆఫ్జల్ బియాబాని,రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్,ఏమ్మెల్యే జాఫర్ హుస్సేన్, ఏమ్మెల్సీ అమేర్ అలీ,మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి తాఫ్సిల్ ఏక్బాల్, సంచాలకులు యాస్మిన్ బాషా,ఈ.వో. సజ్జద్ అలీతోపాటు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు,ముస్లీం మత పెద్దలు,హజ్ యాత్రికులు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే తొలిసారిగా అనాధ పిల్లలకు ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులు -రాష్ట్ర మంత్రి అనసూయ సీతక్క

### రాష్ట్ర వ్యాప్తంగా అనాధ పిల్లలకు ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులను త్వరలో అందజేస్తాం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అనాధ పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డులను త్వరలో అందజేయనున్నట్లు,ఈ కార్డువల్ల ఏలాంటి ఆరోగ్య ఇబ్బందులు కలిగితే కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్యం పొందేలా ఆరోగ్యశ్రీ కార్డులు ఎంతో దోహదం చేస్తాయని రాష్ట్ర మహిళా,శిశు సంక్షేమ ,పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం టూరిజం ప్లాజా హోటల్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన అనాధ,నిరాశ్రయులైన పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా ,బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్,మేయర్ గద్వాల విజయలక్ష్మిలతోకల్సి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మ ంత్రి సీతక్క మాట్లాడుతూ అనాధ పిల్లలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని,మహిళా శిశు సంక్షేమ శాఖలో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని,దీనివల్ల అనాధ పిల్లలకు ప్రభుత్వమే కుటుంబంగా నిలిచి,ప్రభుత్వ అధికారులు అనాధలకు ఆరోగ్యశ్రీ పథకంను అమలు చేస్తుందన్నారు. తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు అంగన్‌వాడి కేంద్రాలు, శిశు సంక్షేమ శాఖలు చేరదీయడం కనీస బాధ్యత,మానవత్వం జోడించి అనాధ పిల్లలు ఆత్మ విశ్వాసంతో అడుగులు ముందుకు వేసేలా ఆటలు,పాటలు చదువులో అగ్రభాగాన ఉండేలా కృషి చేయాలన్నారు. దేశంలోనే మొదటిసారిగా హైదరాబాద్‌లో 2200 మంది అనాధ,నిరాశ్రయులైన పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా అనాధ,నిరాశ్రయులైన పిల్లలకు ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులను అందిస్తామని, వారి సంక్షేమంకోసం పనిచేస్తామన్నారు. రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగిస్తూ అనాధ పిల్లలకు కుల ధృవీకరణ,ఆధార్ ఇప్పటికే అందిచడం రాష్ట్ర చరిత్రలోనే ఓ మైలురాయిగా నిలుస్తుందన్నారు. అనాధ పిల్లలకు అండగా ఉంటూ వారిలో మనోధైర్యాన్ని కల్గిగించి వారి జీవిత లక్ష్యంవైపు వెళ్ళే విధంగా మహిళా సంక్షేమ శాఖ ప్రత్యేక చొరవ చూపాలన్నారు. జిల్లాలో అనాధ,నిరాశ్రయులైన పిల్లలకు ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులు అందించడంలో ప్రత్యేక చొరవ చూపిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని మంత్రి అభినందించారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో అమలు చేయనున్నట్లు ఆయన చెప్పారు. జిల్లాలోని అన్ని అంగన్‌వాడి కేంద్రాలద్వారా కూలీల పిల్లలకు అల్పాహారం అందించేదిశగా ప్రభుత్వం పరిశీలన చేస్తుందని ఆయన తెలిపారు. .జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలోని 50 చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూట్‌లలోని 4వేల మంది పిల్లలకు కుల,జనన,ఆధార్ ధృవపత్రాలను రెడు విడతల్లో అందించడం జరిగిందన్నారు. అనాధ పిల్లల రోగ్య సమస్యలకోసం మెరుగైన వైద్య సేవలందించేందుకు ప్రభుత్వం తరపున అనాధ పిల్లలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ వర్తించేలా చేయడం జరిగిందన్నారు. పిల్లలందరికి రేషన్ కార్డులుకూడ అదించడ ం జరుగుతుందని, అర్బన్ కార్డు,ఆధార్ నెంబర్ ఐ.డి.గా చికిత్స అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పి. అనిల్‌కుమార్ యాదవ్, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి,డిప్యూటీ మేయర్ మోతే శోభన్ శ్రీలతరెడ్డి,మహిళా సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ నిర్మల కాంతి వెస్లీ,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి,డి.డబ్ల్యు.ఓ. అక్కేశ్వర్‌రావు, డిస్టిక్ట్ కో-ఆర్డినేటర్ ఆరోగ్యశ్రీ సాయి నారాయణగౌడ్,డిస్టిక్ట్ మేనేజర్ మహబూబ్ పాష, సి.డి.పి.ఓ.లు, ఐ.సి.డి.ఎస సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వాయర్ ప్రారంభం

**మొదటి పేజి తరువాయి :** ఈ మేరకు వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న మహానగరంతో పాటు తెలంగాణలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసుతల ఏర్పాటుకు అందరం కలిసి కృషి చేయాల్సిన అవసరముందని తెలిపారు. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రహ్మత్‌నగర్, బోరబండ డివిజన్ల ప్రజలు దీర్ఘకాలింగా ఎదుర్కుంటున్న త్రాగు నీరు కష్టాలు త్వరలో దూరంకానున్నాయని స్పష్టం చేస్తు గతంలో లాగ మూడు రోజుల కొకసారి అని కాకుండా ప్రజలకు నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలన్న తలంపుతో 5.75 కోట్ల నిధులతో 3ఎంఎల్ సామర్ధ్యం గల ఈ రిజర్వాయర్‌ను అందుబాటులోకి తీసుకవచ్చాం ఈ మేరకు రెండు డివిజన్లకు చెందిన దాదాపు 15 వెయిల కుటుంబాలకు త్రాగు నీటి సరఫరాలో అంతరాయం ఉండదని పేర్కొంటు ఈ సందర్భం కోసం ప్రజా నాయకులు స్వర్గీయ పి.జనార్ధన్ రెడ్డి చేసిన కృషిని మనము గుర్తు చేసుకోవాల్సిన అవసరముందన్నారు. నగరంలో పెరుగుతున్న వాటర్ కనెక్షన్స్‌కు తగ్గట్టుగా నీరు సరఫరా చేయాలన్న ముందస్తు చర్యల్లో భాగంగా 7 లక్షల రూపాయాల నిధిలతో అభివృద్ధి పనులు ప్రతిపాదనల దశలో ఉన్నాయి ఇక్కడి ప్రజలతో పాటు ఇతర ప్రాంతాల నుండి నగరానికి తరలివస్తున్న జనాభాకు మౌలిక వసతులు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం సహాకారం ఎంతో అవసరం ఆ దిశగా కృషి చేయాలని పొన్నం ప్రభాకర్ కిషన్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి , ఎంపి అనిల్ కుమార్ యాదవ్, వాటర్ వర్క్స్ యండి అశోక్ రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్ , జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్ధులు నవీన్ యాదవ్, మహ్మద్ అజారుద్దీన్, లంకాల దీపక్ రెడ్డి, డివిజన్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి, బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్, కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్ధి భవాని శంకర్, వాటర్ వర్క్స్ సీజీఎం ప్రభు, జీఎం హరి శంకర్, డీజీఎం వాహబ్, మేనేజర్ రాజేందర్, కాంగ్రేస్ పార్టీ నేతలు, కారకర్తలు, బీజేపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమ్మెను విజయవంతం చేయాలి



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఈనెల 20 తారీఖున దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహించనున్నారని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మునిసిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రామావత్ సక్రు నాయక్ పిలుపునిచ్చారు. శనివారం ఎల్బీనగర్ సర్కిల్ 3, శారద నగర్, కమలానగర్ ఏరియాలలో ఏఐటియుసి హయత్ నగర్ మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమ్మెగూడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఎల్బీనగర్ నియోజకవర్గ కోశాధికారి సురేందర్, జిహెచ్ఎంసి సూపర్వైజర్లు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే నా మొదటి ప్రాధాన్యత
## శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారామే నా మొదటి ప్రాధాన్యత అని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, కాలనీల సభ్యులు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించి ఆయన ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టి అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృాఎష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృాఎషి చేస్తామన్నారు.

# జిల్లా బాలభవనంలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలు తీర్చాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : జిల్లా బాలభవనంలో పనిచేస్తున్న సిబ్బందికి డిప్యూటేషన్, ప్రమోషన్స్. బదిలీలు కల్పించాలని హై కోర్ట్ తీర్పు ఇచ్చినట్లు రాష్ట్ర బాల భవన్ ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు కె .వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శి ఎ.విజయ లక్ష్మీ లు తెలిపారు. రాష్ట్ర బాల భవన్ ఉద్యోగుల సంఘం కార్యవర్గ సమావేశం టీఎన్జీవోస్ భవన్ నాంపల్లి జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో జవహర్ బాల భవన్, జిల్లా భవన్, బాల కేంద్ర సమస్యలపై సంఘం సుదీర్ఘ కాలం పోరాటం చేస్తూ వచ్చింది

## హైకోర్టు తీర్పును అమలు చేయాలి

అన్నారు. తమ సమస్యల పరిష్కారం కాని పక్షంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించామని అన్నారు. డీఎస్సీ డైరెక్టర్,మరియు బాల భవన్ డైరెక్టర్లకు హైకోర్టు తీర్పును అమలు చేయాలని వారు కోరారు. బాలభావన హెచ్వోడి లో పన్నే%శీ% డున్నర కోటాను ఇంప్లిమెంట్ చేయడం జిల్లా బాలభవనుల వారికి ప్రమోషన్లు ట్రాన్స్ఫర్లు డిప్యూటేషన్లు కల్పించాలని హైకోర్టు తీర్పులో పేర్కొన్నారని. దీనిని 4వారాలలో అమలు పరచాలని వాళ్లు వెల్లడించారు. వివిధ జిల్లాల నుండి వచ్చిన పాఠశాలకు సంబంధించిన అందరి స్కూల్ టీచర్స్ ను వెంటనే వారి వారి స్వస్థల స్కూల్ లోకి పంపించాలని తీర్పు ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నగరశాఖ, అధ్యక్షులు కట్కూరి శ్రీకాంత్, కార్యదర్శి హరికృష్ణ పంతులు, ప్రభాకర్ రెడ్డి, అవినాష్, అమరేందర్, రాజు, మల్లికార్జున్,బాలభవన్ శివకుమార్, ఉమాబాల, లావణ్య, ప్రసన్న, అయేశా, కృష్ణ , అనురాధ, ఉమా సత్యం, శంకర్, వెంకటేశ్వర్లు , అనిల్ కుమార్, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ మీడియా కన్వీనర్, ఏజీఎం ఇన్చార్జిగా నీలం రమేష్ నూతన నియామకం



సోమాజిగూడ/మేజర్ న్యూస్:ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ మీడియా కన్వీనర్ మరియు ఏజీఎం ఇంచార్జిగా నీలం రమేష్ ను రెడ్ క్రాస్ హైదరాబాద్ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి నూతనంగా నియమించారు. ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించి తన అనుభవాలను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖకు అందించడం కోసం ఈరోజు నూతనంగా మీడియా కన్వీనర్ గా నియమించారు. భవిష్యత్తులో జరగబోయే బ్లడ్ సెంటర్ మరియు జన ఔషధీ మెడికల్, షాపు నిర్మాణం లో పాలుపంచుకొని రెడ్ క్రాస్ నిర్వహించే అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా మీడియా ద్వారా పబ్లిసిటీ చేయడం కోసం ఈరోజు తనను మీడియా కన్వీనర్ మరియు ఏజీఎం ఇన్చార్జిగా నియమించిన హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి కి ఈ సందర్భంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాననీ నీలం రమేష్ తెలిపారు. అంతేకాకుండా మొత్తం రెడ్ క్రాస్, హైదరాబాద్ జిల్లా శాఖకు కూడా ప్రత్యేక కృతజ్ఞతలు నీలం తెలిపారు.

## అగ్రికల్చర్ కాలనీలో కార్పొరేటర్ బిజెడ్‌సి పర్యటన



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :హస్తినాపురం డివిజన్ అగ్రికల్చర్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ ,జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పాటిల్, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దెంది శశిధర్ రెడ్డి , కాలనీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి నెలకొన్న సమస్యల ను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి ప్రధానంగా కాలనీ లో నెలకొన్న సమస్యలను వారి దృష్టికి తీసుకొచ్చారు. సానుకూలంగా స్పందించి మా దృష్టికి వచ్చిన సమస్యలను త్వరలోనే పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం దెంది శశిధర్ రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన అల్పాహారం విందును స్వీకరించారు.కార్యక్రమంలో జిహెచ్ఎంసి కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి , గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ,కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, ట్రెజరర్ జితేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ భూనీలా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవం



కొండాపూర్,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని టీఎన్జీవో కాలనీలో గల శ్రీ భూ నీళా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గాంధీ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవ మహోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కృపా కటాక్షాలతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండలని, ఉండాలని కోరుకున్నాన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మంత్రి ప్రగడ సత్యనారాయణ,టీఎన్జీవో కాలనీ వాసులు సుధాకర్, కారెం రవీందర్ రెడ్డి, విఠల్, కృష్ణ రెడ్డి, హన్మ నాయక్, కృష్ణ మోహన్, సంజీవయ్య భక్తులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తా : సిర్మణి నరేశ్ ముదిరాజ్





సనత్ నగర్,మేజర్ న్యూస్: సనత్ నగర్ డివిజనులోని నాగ రాజేశ్వరినగర్ కు చెందిన సిర్మణి నరేశ్ ముదిరాజ్ బిజెపి డివిజన్ అధ్యక్షుడిగా నియమి తుల య్యారు.ఈ మేరకు పార్టీ జిల్లా కార్యాల యంలో జిల్లా అధ్యక్షుడు గుండగొని భరత్ గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని శుక్రవారం అందుకున్నట్లు నరేశ్ వెల్లడించారు.ఈ విషయమై ఆయన మాట్లాడుతూ బూత్ అధ్యక్షుడిగా,డివిజన్ యువ మోర్చా సారథిగా,బిజెపి ప్రధాన కార్యదర్శిగా పని చేసిన అనుభవం తనకుందన్నారు.తనపై నమ్మకంతో పార్టీ డివిజన్ అధ్యక్ష బాధ్యతను అప్పగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ప్రకటించారు.తనకు సహాయసహకారాలు అందిస్తున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,సీనియర్ నాయకులు శ్యాంసుందర్ గౌడ్,భరత్ గౌడ్, శ్రీశైలం గౌడ్, లింగంపల్లి నర్సింగ రావు, వెల్లా రామ్మోహన్, దయానంద్ లకు ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం జిల్లా నాయకులు ఆకుల మహేశ్, కన్నూరి క్రాంతికుమార్ సిర్మణి నరేశ్ ను అభినందించారు.

## ఎఫ్ టీపీసీ తెలంగాణ మీడియా చైర్మన్‌గా కిరణ్ బేజాడి నియామకం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఎఫ్ టీపీసీ ఇండియా) తెలంగాణ రాష్ట్ర మీడియా సెల్ చైర్మన్ గా కిరణ్ బేజాడి నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఎఫ్ టీపీసీ ఇండియా అధ్యక్ష, కార్యదర్శులు చైతన్య జంగా, పాకలపాటి విజయ్ వర్మలు నియమక పత్రం అందజేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. ఈనెల 31న దివంగత నటుడు సూపర్ స్టార్ కృష్ణ పేరిట సూపర్ అవార్డులను వివిధ రాష్ట్రాల్లోని పలు రంగాల్లోని సేవలను అందించిన ప్రముఖులకు ప్రధానోత్సవ కార్యక్రమాన్ని ఎల్.వి.ప్రసాద్ ల్యాబ్ లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎఫ్ టీపీసీ ఇండియా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఫిలిం సమ్మిట్స్, ఫిలిం టూరిజాన్ని అభివృద్ధి చేయడంలో నిరంతరం పాటు పడుతుందని పేర్కొన్నారు. ఇటీవల యునైటెడ్ నేషన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించడం కూడా తమ సంస్థకు గర్వకారణం అన్నారు. కిరణ్ బేజాడి మాట్లాడుతూ ఫిలిం ఇండస్ట్రీకి తన వంతు ఇతోధికంగా సాయ పడతానిని తెలిపారు. సినీ నటులు ఆహారిక, సాల్మన్ శాని, వి-5 సీఈవో, ఎండీ కె.వెంకటేష్, భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సత్యం రాంపల్లి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మున్నూడు చందు, నటీనటులు యూ.రాజేశ్వరి, ఇంటర్నేషనల్ ఫ్యాషన్ డిజైనర్ భార్గవి వినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 'గొప్ప మానవతావాది, సంస్కరణ వాది వీరబ్రహేంద్రస్వామి'-ప్రొ.ఎన్.గోపి

### ఓయూలో 'కర్మయోగి వీరబ్రహ్మం' ధర్మనిధి ప్రసంగం



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః ఉస్మానియా యూనివర్సిటీ బీసీ సెల్ (ప్రొ.జి.ఉపేందర్),వీరబ్రహ్రేంద్ర స్వీయ ఆధ్యాత్మిక దివ్యోద్దీపన స్వచ్ఛంధసంస్థ(కన్వీనర్ అడ్లూరి రవీంద్రాచారి) ల సంయుక్త ఆధ్వర్యంలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరహ్రేంద్రస్వామి ధర్మనిధిప్రసంగం -"కర్మయోగి వీరబ్రహ్మం" ఓయూ సైన్స్‌కాలేజీ ఆడిటోరియంలో జరిగింది.సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వైస్ ఛాన్సలర్ ప్రొ.ఎన్.గోపీ కీలకోపన్యాసం చేసారు.ఓయూ వీసీ ప్రొ.కుమార్ మొలుగారం, ప్రొ.టి.గౌరీశంకర్(పూర్వ రిజిస్ట్రార్ , సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం),ప్రొ.టి.వెంకటరాజయ్య,బీసీసెల్ డైరెక్టర్ డా.జి.ఉపేందర్, వీరబ్రహ్రేంద్ర స్వీయ ఆధ్యాత్మిక దివ్యోద్దీపన స్వచ్ఛంధసంస్థ కన్వీనర్ అడ్లూరి రవీంద్రాచారి-పాల్గొన్నారు.ప్రొ.ఎన్.గోపీ మాట్లాడుతూ వీరబ్రహేంద్రస్వామి గొప్పమానవతావాది ,సంఘుసంస్కర్త అని పేర్కొన్నారు. నిరంతరం ప్రజలతో మమేకమై ప్రజాసంక్షేమం కోసం తన ఆధ్యాత్మికతను, తాత్వికతను ఉపయుక్తం చేసాడని అన్నారు. గొప్ప యోగశక్తితో కాలజ్ఞానం చెప్పారని, ప్రజాకవి వేమన, వీరబ్రహేంద్రస్వామి స్నేహి తులుగా ఉన్నారని అన్నారు. శ్రీకృష్ణ దేవరాయల కాలంలో సమాజంలో కులవృత్తులు నశించిపోయి పల్లెలు నగరాలుగా మారుతున్న పరిస్థితుల్లో బ్రాహ్మణేతర కులాలను సమైక్యపరిచి సమాజ మార్పుకు దోహదపడిన దార్శనికుడని డా.ఎన్.గోపీ పేర్కొన్నారు. బ్రాహ్మణులతో సైద్ధాంతిక పోరాటం చేసిన తాత్వికుడు వీరబ్రహ్మేంద్రస్వామి అని పేర్కొన్నారు.అన్ని మతాలను సమాధరించాడని, స్త్రీలకు ఉన్నత గౌరవం ఇచ్చాడని సందేశమివ్వడమే గాక వాటిన తన జీవితంలో ఆచరించి చూపాడని అన్నారు.గొప్పసాంస్కృతిక చైతన్యాన్ని నాటి సమాజంలో 17వ శతాబ్దంలో తాను తిరిగాడిన సమాజంలో మార్పుకోసం పరితపించిన మహనీయుడు వీరబ్రహ్మేంద్రస్వామి అని పేర్కొన్నారు. జనాల్ని సమీకరించి గొప్ప దార్శనికతను ,యోగాన్ని ప్రదర్శించాడని, వీరబ్రహేంద్రస్వామి మన తెలుగువారు కావడం మన అదృష్టమని డా.ఎన్.గోపీ పేర్కొన్నారు.ఓయూ పరిశోధక విద్యార్థులకు వీరబ్రహేంద్రస్వామి తాత్వికత, సంస్కరణలు, ఆధ్యాత్మిక చైతన్యం గొప్ప పరిశోధనా అంశాలుగా ఉపయుక్తమవుతాయని ఓయూ వీసీ ప్రొ.కుమార్ మొలుగారం పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో విశ్వబ్రాహ్మణ సమాజం ఈ ధర్మనిధి ప్రసంగం కార్యక్రమంలో పాల్గొన్నారు.

**TENDER NOTICE**

**FOR SUPPLY & COMMISSIONING OF 2 MW SOLAR PLANT AT Dr.M.PRABHAKARA REDDY, CHITRAPURI COLONY**

TELUGU CINE WORKERS CO-OPERATIVE HOUSING SOCIETY LIMITED Regd.No.TBC-608, invites "EXPRESSION OF INTEREST" for Design, Approvals, Supply, Installation, Testing and commissioning of 2 MW (total for under mentioned locations) Solar Rooftop PV Plant at EWS, LIG, MIG, HIG, HIG-Duplex, Office, Water sump, LIG-STP and LIG-22 Block side STP at Dr.M.Prabahakara Reddy Chitrapuri Colony, Manikonda Jagir (Post), Gandipet (M), Hyderabad – 500 104.

Interested parties can obtain "application form set" from the Society office at Chitrapuri Colony on all working days by submitting Demand Draft for Rs.10,000/- (non-refundable) for each application in favour of "TELUGU CINE WORKERS CO-OPERATIVE HOUSING SOCIETY LIMITED" payable at Hyderabad.

Sale of application from 19-05-2025 to 26-05-2025 on all working days from 10.30 AM to 5.00 PM.

Last date for submission of application is up to 15-00 hours of 10-06-2025. Opening of Bids on 10-06-2025 4.00 PM Society reserves the right to accept or reject any tender without assigning any reason.

Sd/- (P. Satyanarayana Dora)
Secretary
Contact Cell.No. 9381970297
Email: Chitrapuricolony@gmail.com
Date: 18-05-2025

# శిల్పారామంలో ముగిసిన సమ్మర్ ఫెస్టివల్ క్యాంపు

## అలరించిన భరత నాట్య ప్రదర్శన









మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్లోని శిల్పారామంలో పదిహేను రోజులుగా కొనసాగుతున్న సమ్మర్ ఫెస్టివల్ క్యాంపు శనివారం ముగిసింది. క్యాంపులో పాల్గొన్న చిన్నారులు, పెద్దవాళ్లు మట్టి బొమ్మలు, కుండలు, ఆక్రిలిక్, మధుబని పెయింటింగులలో శిక్షణ పొందడంతో పాటు భగవద్గీత శ్లోకాలను అభ్యసించారు.చివరి రోజున క్యాంపులో పాల్గొన్న వారు స్వయంగా తయారు చేసిన పలు వస్తువులను ప్రదర్శనలో ఉంచారు. శిక్షణ పొందిన వారందరికీ శిల్పారామం ప్రత్యేక అధికారి కిషన్ రావు ప్రశంసా పత్రాలను అందజేశారు. తక్కువ సమయంలో మెరుగైన శిక్షణను నేర్చుకున్న చిన్నారులను ప్రత్యేకంగా అభినంది ంచారు. ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న సమ్మర్ ఫెస్టివల్ క్యాంపునకు మంచి ఆదరణ లభిస్తుందన్నారు. భవిష్యత్తులోను ఈ క్యాంపు కొనసాగుతుందని, ఔత్సాహికులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.అదేవిధంగా సాయంత్రం హంపి థియేటర్ లో నాద ముద్ర స్కూల్ అఫ్ మ్యూజిక్ అండ్ డాన్స్ చైతన్య కుసుమ ప్రియా వారి శిష్య బృందం భరతనాట్యాన్ ప్రదర్శనలో గణేశా పంచరత్న, కౌతం, శృంగారలహరి , సప్త తాండవం, సూర్యాష్టకం, అర్ధనారీశ్వరాష్టకం, తిల్లాన, మంగళం అంశాలను రీతూపర్ణ, లాశ్రీత సాయి, హరిణి, అనన్య, తరిని, నిహారిక, మానస, శ్రీలత, డాక్టర్ ఆనంద్ మీనన్, రమ్య ప్రదీప్ లు ప్రదర్శించి మెప్పించారు. డాక్టర్ శ్రీష్టి బుధోరి భరతనాట్య ప్రదర్శనలో దశావతరం, తిల్లాన, విషమ కారణాన, జగదోదరణ అంశాలను ప్రదర్శించి మెప్పించారు.

# సర్వేనెంబర్ 79 ప్రభుత్వ భూమిని కాపాడండి

## హైడ్రా అధికారులకు శేరిలింగంపల్లి సీపీఎం (ఎం) సభ్యులు ఫిర్యాదు

హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి మండలం పరిధిలోని హఫీజ్ పెట్ సర్వే నంబర్ 79 లోని ప్రభుత్వ భూమిలో కబ్జా జరిగిందని దానిని హైడ్రా అధికారులు ప్రభుత్వ భూమి అని నిర్ధారించి గత నెలలో కూల్చివేశారని .కాగా కబ్జాదారులు మళ్ళీ దానిలో కంచె వేశారని శేరిలింగంపల్లి సిపిఎం (ఎం)జోన్ కమిటీ సభ్యులు సి.శోభన్,వి.మాణిక్యం ,కె.కృష్ణ,ఎన్. వరుణ్ లు శనివారం హైడ్రా కమీషనర్ కు పిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నంబర్ 79 ప్రభుత్వ భూమి అని రికార్డులు ఉన్నాయని కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని కృష్ణప్రసాద్ అనే వ్యక్తి కబ్జా చేసి అమ్ముకున్నాడని పిర్యాదు చేశారు.ఈ వ్యవహారం పై వెంటనే విచారించి చర్యలు తీసుకోవాలని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు.

## ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయం : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయమని, అన్ని రంగాలలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాంమని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శనివారం 125 గాజుల రామారం డివిజన్ మిథిలా నగర్ నందు 20లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌళిక వసతుల కల్పనలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్నీ ప్రాంతాలలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించి అభివృద్ధి పరుస్తామన్నారు. ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, శివా నాయక్, ఆసిఫ్, ప్రసాద్, నిజాంపేట్ కార్పొరేషన్ కు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మిథిలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ ఠాగూర్, ప్రధాన కార్యదర్శి చెంగల్ రాయుడు, ఉపాధ్యక్షులు చంద్రమోహన్, కమిటీ సభ్యులు నరసింహా, హన్మంత్ రావు, శ్రవణ్, రామకృష్ణ, శివ, ప్రవీణ్ పోతినేని, కిషోర్, సుధాకర్, వెలగపూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయం : మాజీ డిప్యూటీ మేయర్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా అనారోగ్యంతో ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు సీఎం సహాయ నిధి అండగా నిస్తుందని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. శనివారం నిజాంపేట్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మంజూరు చేయించిన సీఎం సహాయనిధిని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ చేతుల మీదుగా లబ్ధిదారులు కృష్ణ గౌడ్, అర్జ వెంకట శేషమ్మలకు చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిధి పథకం నిరుపేదలకు వరం లాంటిదని అన్నారు. అనారోగ్య బాధితులు సీఎంఆర్ ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



## వికలాంగులకోసం కేటాయించబడిన బ్యాక్‌లాగ్ ఉద్యోగాలకోసం తాత్కలికంగా అభ్యర్థుల ఎంపిక

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీ బ్యూరో, మేజర్ న్యూస్: 27ఫిబ్రవరి,2019న వెలువడిన వికలాంగులకొరకు వివిధ రకాల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలకోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులనుంచి,వారి అర్హత మేరకు తాత్కలికంగా అభ్యర్థుల ఏంపిక చేపడుతున్నట్లు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ జాబితాను సహాయ సంచాలకులు,వికలాంగులు,వయో వృద్ధులు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ వారి కార్యాలయం,లక్డికాపూల్‌లోని హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో తమ జిల్లా అధికారిక వెబ్‌సైట్‌ను శనివారంనుంచి ప్రదర్శించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ జాబితలో ఏమైనా అభ్యంతరాలుఉంటే వాటిని ఈనెల 19వ తేదినుంచి,21వ తేదివరకు స్వీకరిస్తున్నట్లు,అట్టి అభ్యర్థనలను ఈనెల 22వ తేదిన పరిశీలించి,పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఏంపికైన తుది అభ్యరుథల జాబితాను ఈనెల 23వ తేదిన ప్రకటించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.

## బిజెపి నేతల తిరంగా ర్యాలీ



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా హిమాయత్ నగర్ డివిజన్ బిజెపి నేతలు తిరంగా ర్యాలి చేపట్టారు. శనివారం చేపట్టిన ఈ ర్యాలీలో జాతీయ జెండాలను చేపట్టిన నేతలు జవాన్ల ధైర్య సాహసాలను కీర్తించారు. ఉగ్ర మూకలను చీల్చి చెండాడిన జవాన్లకు దేశం యావత్తు అండగా ఉంటుందన్నారు. ప్రధాని మోడీ పాకిస్తాన్ ను అష్టదిగ్బంధనం చేసి ప్రపంచ దేశాల ముందు దోషిగా నిలబెట్టారన్నారు. ఉగ్రవాద స్థావరాలను నిర్మూలిస్తేనే పాకిస్తాన్ కు పుట్టగతులు ఉంటాయని అన్నారు. కుటీలో బుద్ధి కలిగిన పాకిస్తాన్ కు ప్రధాన మోడీ గట్టిగా బుద్ధి చెప్పారని కీర్తించారు. ఉగ్రవాదాన్ని నిర్మూలిస్తేనే పాకిస్తాన్ కు సింధు జలాల ఒప్పందాలను పునః పరిశీలించాలని కోరారు. దేశాన్ని గెలిపించడంలో అమరులైన జవాన్ల త్యాగాలు వెలకట్టలేని మని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళా మోర్చా నేతలు, వివిధ సంఘాల నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దీపికకు గణితంలో పీహెచ్‌డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని దీపిక ఏ.ఆర్. డాక్టరేట్ కు అర్హత సాధించారు. లీనియర్, నాన్-లీనియర్, ఎక్స్ పోనెన్షియల్ స్ట్రెచింగ్ షీట్ పై నానో ఫ్లూయిడ్ల వేడి, ద్రవ్యరాశి బదిలీ విశ్లేషణకు సంఖ్యా విధానం అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. గోవర్ధన్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ దీపిక చేసిన పరిశోధన నానో ఫ్లూయిడ్లతో కూడిన సంఖ్యా మోడలింగ్, ఉష్ణ బదిలీ దృగ్విషయాలపై వినూత్న అంతర్దృష్టులను అందిస్తుందని తెలిపారు. ఇది ఇంజనీరింగ్, మెటీరియల్ సైన్సెస్ లో పెరుగుతున్న ఆసక్తిని తెలియజేస్తోందన్నారు. అంతేగాక, ఈ పరిశోధనలో భాగంగా, డాక్టర్ దీపిక నాలుగు పరిశోధనా పత్రాలను స్కోపస్ ఇండెక్స్డ్ జర్నల్ లో ప్రచురించినట్టు తెలియజేశారు.డాక్టర్ దీపిక సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.డాక్టర్ దీపిక సాధించిన విజయం, ఆయా విభాగాలలో అత్యాధునిక పరిశోధన, విద్యా నైపుణ్యాన్ని పెంపొందించడంలో గీతం యొక్క నిరంతర నిబద్ధతను నొక్కి చెబుతోందన్నారు.

# ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి హన్మంత్‌రెడ్డికి లేదు



**- బీఆర్ఎస్ నాయకులు పుప్పాల భాస్కర్**

కొంపల్లి, మేజర్ న్యూస్: బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను విమర్శించే స్థాయి కాంగ్రెస్ నేత కొలన్ హన్మంత్‌రెడ్డికి లేదని 129 సూరారం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ శనివారం ఒక ప్రకటనలో అన్నారు. ఇటీవల మీడియా సమావేశం నిర్వహించి ఎమ్మెల్యే వివేక్‌పై కొలన్ హన్మంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల పట్ల శనివారం చింతల్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో ఆ పార్టీ నాయకులు, డివిజన్ల అధ్యక్షులు స్పందించారు. పుప్పాల భాస్కర్‌తో పాటు పలు డివిజన్ల అధ్యక్షులు మాట్లాడుతూ కొలన్ హన్మంత్ రెడ్డి ముందు నిద్రమత్తు వీడి ప్రజా జీవితంలోకి రావాలని, అప్పుడే ప్రజల సమస్యలు, కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరు తెలుస్తుందన్నారు. ఎన్నికల్లో డబ్బులకు అమ్ముడుపోయే వ్యక్తి హన్మంత్‌రెడ్డి అని, కుత్బుల్లాపూర్ అభివృద్ధి కారకులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజల ఆశీర్వాదంతో హ్యాట్రిక్ ఎమ్మెల్యే గా గెలుపొంది ప్రజల మన్ననలను అందుకున్న మా నాయకుడిని విమర్శించే స్థాయి హన్మంత్‌రెడ్డిది కాదన్నారు. హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలుపొందిన చరిత్ర ఎమ్మెల్యే వివేకానంద్‌ది అని, హ్యాట్రిక్ లూజర్ గా పేరుతెచ్చుకున్న చరిత్ర హన్మంత్‌రెడ్డిది అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ టీం ఎక్కడ పడితే అక్కడ వసూళ్లకు పాల్పడుతున్నారని, 2018 ఎన్నికల్లో డబ్బులకు అమ్ముడుపోయింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ప్రజా సంక్షేమం గురించి కనీసం అవగాహన లేకుండా హన్మంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఆరు నెలలుగా కుత్బుల్లాపూర్ తహసీల్దార్ సెలవులపై వెళ్ళాడని, దీంతో అధికారి లేక ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తుదారులు పడుతున్న అవస్థలు కనబడటం లేదా అని ప్రశ్నించారు. కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ అని చెప్పుకునే నీవు, ఈ సమస్యపై ఆటు ముఖ్యమంత్రిని గానీ, ఇంచార్జి మంత్రిని గానీ కలిసి సమస్య పరిష్కరించిన పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ అనాలోచిత, అరాచక పాలనపై సుప్రీమ్ కోర్ట్ మొట్టికాయలు వేయడంపై మా ఎమ్మెల్యే అన్నవి వాస్తవం కదా అని ప్రశ్నించారు. కంచె గచ్చిబౌలి భూముల వ్యవహారంలో మీ కాంగ్రెస్ పాలకులు చేసిన దమనకాండ నిజం కదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు ప్రజా సమస్యలను, హామీలను, సంక్షేమ పథకాలను గాలికి వదిలేస్తూ పాలన కొనసాగిస్తుందన్నారు. కాంగ్రెస్ పాలన, సీఎం పనితీరుపై మీ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ తప్పు పట్టారన్నారు. ఇప్పటికైనా మా నాయకులు బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గురించి మాట్లాడేటపుడు కొలన్ హన్మంత్‌రెడ్డి విషయ పరిజ్ఞానం, కనీస అవగాహనతో మాట్లాడాలని, లేనట్లైతే బీఆర్ఎస్ శ్రేణులు, కుత్బుల్లాపూర్ ప్రజలు, వివేకన్న అభిమానుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఈ సమావేశంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, జీహెచ్ఎంసీ డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, ఎర్వ శంకరయ్య, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, నరేందర్ రెడ్డి, నదీమ్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరంగా యాత్రలో పాల్గొన్న కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్:భారత పరాక్రమానికి ప్రతీక ఆపరేషన్ సింధూర్ వీర విజయాన్ని స్మరించుకుంటూ మన సైనికుల వీరత్వాన్ని త్యాగాన్ని మనన చేసుకుంటూ నగరంలో సిటిజన్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ వారి ఆధ్వర్యంలో దేశ సైనికుల గౌరవార్ధమై డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ట్యాంక్ బండ్ నుండి త్రివర్ణ పతాక శక్తిని చాటుతూ సాగిన తిరంగా ర్యాలీలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ర్యాలీకి ముందుగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎన్‌జిఓస్ కాలనీ ఎస్‌కెడినగర్ చౌరస్తా నుండి కార్పొరేటర్ లచ్చిరెడ్డి నాయకత్వంలో బిజెపి నాయకులు విష్ణువర్ధన్‌రావు, కొంతం నవకిషోర్‌రెడ్డి, శంకరయ్యగౌడ్, రఘురాంనేత, శరత్‌కుమార్, జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌శర్మ, మహేష్‌గౌడ్, మహేందర్‌రెడ్డి, సుధీర్, కామేష్, వెంకట్‌రెడ్డి, ప్రభాకర్, నరసింహారెడ్డి, రమేష్, శ్రీనివాస్, బద్రారెడ్డి, మురళి, సురేష్‌కుమార్, కళ్యాణ్, దుర్గాప్రసాద్, శశి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో ప్రజలకు మెరుగైన సేవలు

- ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్షేమ పథకాల అమలు
- మధు యాష్కి గౌడ్ ప్రత్యేక చొరవతో హస్తినాపురం డివిజన్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు
- గత ప్రభుత్వంలో పేరుకే కోట్ల నిధులు మంజూరు బిఅభివృద్ధి శూన్యం
- హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దెంది శశిధర్ రెడ్డి

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ప్రజా పాలనలో ప్రజలకు సముచిత న్యాయం అందుతుందని, ప్రజా అవసరాలను గుర్తించి ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమని హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దెంది శశిధర్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ అరాచక పాలనతో విసిగిపోయిన ప్రజలు నేడు మెరుగైన సేవలను పొందుతున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పకడ్బందీగా అమలుపరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం సఫలీకృతమైందన్నారు.. ప్రతి పేదవాడికి పట్టెడన్నం పెట్టాలనే లక్ష్యంతో రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం అందించే కార్యక్రమం ఒక విప్లవంగా కొనసాగుతుందన్నారు. గతంలో తీసుకున్న రేషన్ అమ్ముకోవడానికి లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని, నేడు తీసుకున్న రేషన్ బియ్యం తింటూ కుటుంబ సమేతంగా ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎల్బీనగర్ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి ఉందన్నారు. ఆ మేరకే అభివృద్ధి పనులకు అడిగినంత నిధులను మంజూరు చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ ఆధ్వర్యంలో హస్తినాపురం డివిజన్ కు ప్రత్యేక నిధులు మంజూరు అవుతున్నాయని తెలిపారు. అట్టి నిధులతో ఇప్పటికే హస్తినాపురం డివిజన్లో 90 శాతం అభివృద్ధి పనులు పూర్తయి నాయని పేర్కొన్నారు. మిగిలిన అరకొర పనులు త్వరలోనే పూర్తి చేసి హస్తినాపురం డివిజన్ ను జిహెచ్ఎంసి పరిధిలో మెరుగైన డివిజన్ గా రూపుదిద్దటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. అదే క్రమంలో మధు యాష్ కి గౌడ్ ప్రత్యేక చొరవ చూపుతూ హస్తినాపురం డివిజన్లో తరచూ పర్యటిస్తూ సమస్యలను పరిశీలిస్తున్నారనీ తెలిపారు. గత ప్రభుత్వ హాయంలో పేరుకే కోట్ల నిధులు మంజూరైనట్లు ప్రకటించుకోవడం తప్ప అభివృద్ధి ఆన వాలు మచ్చుకైనా కనపడిన దాఖలాలు లేవని ఆరోపించారు. చేసిన అభివృద్ధిని చెప్పుకుంటే విపక్షాలు భుజాలు తడుముకోవడం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవ చేశారు.



# క్రికెట్ టోర్నమెంట్ విజేతలు ఛత్రపతి శివాజీ బాయ్స్ టీమ్..




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ ఆధ్వర్యంలో వారి నివి చారిటబుల్ ట్రస్టు సౌజన్యంతో నిర్వహించిన గాంధీనగర్ అండర్ 14 క్రికెట్ టోర్నమెంట్ విజేతగా ఛత్రపతి శివాజీ బాయ్స్ టీమ్ నిలిచారు. గత రెండు రోజులుగా జరుగుతున్న మ్యాచ్ లు, మొత్తం 16 టీంలు అడగా ఫైనల్ మ్యాచ్ లో ఐకాన్ స్టార్స్ రన్నరప్ గా నిలిచారు.గెలుపొందిన టీమ్ కు పది వేల రూపాయల నగదు బహుమతి, ట్రోఫీ అందచేయగా,రన్నరప్ టీంకు ఐదువేల నగదు మరియు బహుమతులను గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ పావని

వినయ్ కుమార్ అందచేశారు.విచ్చేసిన ప్రముఖుల చేతులమీదుగా టోర్నమెంట్లో పాల్గొన్న అందరికీ సర్టిఫికెట్లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సెంట్రల్ జోన్ అడిషనల్ డీసీపీ శ్రీ ఆనంద్ గారు,ఇండియన్ మాజీ క్రికెటర్ వెంక ప్రతాప్ గారు, ఓబీసీ మూర్చ జాతీయ కార్యవర్గ సభ్యులు పూస రాజు,బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ శ్రీ ఎ.వినయ్ కుమార్ గారు బీజే వై ఎమ్ మహంకాళి జిల్లా అధ్యక్షులు మద్దూరి శివాజీ, పాల్గొనగా,వారి తోపాటు బీజేపీ డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీకాంత్,కృష్ణ ప్రసాద్, ఎం.ఉమేష్,మహమూద్, ప్రకాష్ యాదవ్, శివకుమార్,నర్సింహా, సాయి కుమార్, ఆనంద్ రావు,డి. కుమార్, యాదగిరి,అరుణ్ కుమార్,రాహుల్,సాయి తేజ,గోపి, జ్ఞానేశ్వర్,నీరజ్, ప్రశాంత్,సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే తప్పదు

**- రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు,చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి**

**- శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త విస్తృతస్థాయి సమావేశం**




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం మాటిస్తే మాట తప్పక నెరవేరుస్తుందని, ఇచ్చిన వాగ్దానాలను, హామీలను తప్పక నెరవేర్చే ప్రభుత్వం కాంగ్రెస్ అని డీసీసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు,చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి అన్నారు . శనివారం మదీనాగూడలోని కినార గ్రాండ్ హోటల్ లో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటిస్తే తప్పక నెరవేరుస్తుందని, ప్రజలు, కార్యకర్తలు ఎవ్వరూ అధైర్యపడవద్దని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రతి ఒక్క కార్యక్రమం,పథకం ప్రజలకు చేరేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని,కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం ప్రతిఒక్కరి బాధ్యతగా ముందుకు సాగాలని అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ,ప్రతి ఒక్క కార్యకర్తకి అండగా నిలుస్తామని,పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ తెలిపారు .ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్ , ఉప్పలపాటి శ్రీకాంత్ , మాజీ కార్పొరేటర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,మహిళా కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
18 మే 2025

# యూనిఫైడ్ కౌన్సిల్ టాలెంట్ సెర్చ్ వార్షిక పురస్కారాల ప్రధానం

**- పిల్లల విశ్లేషణాత్మక శక్తితో నే ఉన్నత శిఖరాలకు :మంత్రి సీతక్క - జాతీయ, అంతర్జాతీయ ఒలింపియాడ్లలో ఉత్తమ ప్రతిభ చూపిన 250 మంది విద్యార్థులకు ఘన సన్మానం**




హైదరాబాద్, మేజర్ న్యూస్ : యూనిఫైడ్ కౌన్సిల్ ఫౌండేషన్ వార్షిక అవార్డుల ప్రదానోత్సవం -2025, హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో ఘనంగా జరిగింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన వివిధ ఒలింపియాడ్ టాలెంట్ సెర్చ్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అవార్డులను అందజేసింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ మరియు మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హాజరై విద్యార్థులకు పురస్కారాలను అందజేశారు. ఆమెతో పాటు గౌరవ అతిథులుగా సహజ్ సందు (%బ-ఔశీతీఎం%), నటుడు %డ% మోటివేషనల్ స్పీకర్ కె.వి. ప్రదీప్, ప్రఖ్యాత వ్యక్తిత్వ వికాస నిపులు డా. బి.వి. పట్టాభిరాం, లీడర్ షిప్ కోచ్ గంపా నాగేశ్వర రావు తదితరులు కూడా విద్యార్థులకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మం త్రి సీతక్క మాట్లాడుతూ, పిల్లల్లో విశ్లేషణాత్మక, సృజనాత్మక ఆలోచనల్ని పెంచడానికి యూనిఫైడ్ నిర్వహిస్తున్న ఒలింపియాడ్స్ పరీక్షలు వారి భవిష్యత్‌కు బలమైన పునాదులవుతాయని అన్నారు. పోటీ ప్రపంచంలో పాఠశాల విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికితీసేందుకు యూనిఫైడ్ కౌన్సిల్ చేస్తున్న కృషిని మంత్రి అభినందించారు. యునిఫైడ్ కౌన్సిల్ %జజుూ% శ్రీనివాస్ కల్లూరి మాట్లాడుతూ విద్యార్థుల్లో భావనా శక్తి, ఆలోచనా విధానం, సమస్యలు పరిష్కరించే సామర్థ్యాన్ని పరీక్షించేలా ఒలింపియాడ్లను గత 26 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని అన్నారు.

విశ్వవ్యాప్తంగా పాల్గొన్న విద్యార్థులు ... జాతీయ స్థాయి సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ (%NSTSE%), యునిఫైడ్ సైబర్ ఒలింపియాడ్ (%UCO%), యునిఫైడ్ ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలింపియాడ్ (%UIEO%), యునిఫైడ్ ఇంటర్నేషనల్ మాథమేటిక్స్ ఒలింపియాడ్ (%UIMO%), యునిఫైడ్ ఇంటర్నేషనల్ జనరల్ నాలెడ్జ్ ఒలింపియాడ్ (%ఖ×+ఖూ%)లో నిర్వహించిన పరీక్షల్లో జాతీయ స్థాయితో పాటు అంతర్జాతీయంగా మలేషియా, సింగపూర్, అమెరికా, ఇండోనేషియా, సౌదీ అరేబియా, యూఏఈ, కువైట్, ఒమాన్, యెమన్, రష్యా, బహ్రెయిన్, ఖతార్, టాంజానియా వంటి 30 పైగా దేశాల నుండి 10 లక్షల మందికిపైగా విద్యార్థులు ఈ ఒలింపియాడ్లలో పోటీ పడ్డారు. దేశం నలుమూలల నుండి ఎంపికైన 250 మంది టాప్ ర్యాంకర్స్‌కు గోల్డ్ మెడల్స్, ల్యాప్‌టాప్‌లు, టాబ్లెట్ పీసీలు, నగదు బహుమతులలను అందజేశారు. అలాగే, విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాలలు, ఉపాధ్యాయులకు "బెస్ట్ పెర్ఫార్మెన్స్ స్కూల్ అవార్డ్స్" కూడా అందజేశారు.

# ఉస్మానియా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నొప్పి నివారణ కేంద్రంను ప్రారంభించిన హెల్త్ సెక్రెటరి క్రిష్టియనా చోంగ్తు

**నొప్పి నివారణ కేంద్రం ఏర్పాటు ప్రభుత్వ ఆరోగ్య రంగంలోనే తొలి అడుగుకు శ్రీకారం**







సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఉస్మానియా జనరల్ ఆసుపత్రి ఇప్పటివరకు కేవలం అరుదైన ఆపరేషన్లను నిర్వహించడంలో సరికొత్త రికార్డులను సృష్టిస్తున్న విషయం అందరికి తెలిసిందే.అయితే ఈసారిమాత్రం ఉస్మానియా ఆసుపత్రిలో కొందరు దాతల సహకారంతో ఏకంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే, ఉస్మా నియా ఆసుపత్రిలో కొత్తగా ఎలాంటి డబ్బులు చెల్లించకుండానే,రోగులకు ఉచితంగా "సమగ్ర నొప్పి నిర్వహణ సేవలు (పెయిన్ క్లీనిక్)కు శ్రీకారంచుట్టారు. ఈ కేంద్రం ప్రారంభోత్సవంతో ప్రభుత్వ ఆరోగ్య రంగంలోనే సరికొత్త రికార్డును సృష్టించింది ఉస్మానియా ఆసుపత్రి. శనివారం ఉదయం ఉస్మానియా ఆసుపత్రిలో పెయిన్ క్లీనిక్ కేంద్రం ఏర్పాటులో ప్రధానంగా విదేశాల్లోఉన్న కొందరు వైద్యులు, ,రోగి సహాయత ట్రస్ట్‌ల సహకారంతో ఈ కేంద్రాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి క్రిష్టియానా చోంగ్తు ముఖ్య అతిథిగా విచ్చేసి,ప్రత్యేకంగా గౌరవ అతిథి వైద్య విద్యా సంచాలకులు డా. నరేందర్‌కుమార్,ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్,ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. నరేందర్‌కుమార్,అనస్థీషియా విభాగం అధిపతి డా. అభిమన్యుసింగ్‌తోకల్సి ఈ కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపల్ సెక్రెటరి క్రిష్టియనా చోంగ్తు మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో లభ్యమయ్యే పెయిన్ క్లీనిక్ వైద్యంను ఉస్మానియా వంటి అతిపెద్ద ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఉచితంగా పెయిన్ క్లీనిక్ సేవలను అందించేందుకు దాతలు ముందుకువచ్చి,ఈ ప్రాజెక్టును అందించడం ఎంతో అభినందనీయమన్నారు. డి.ఎం.ఈ. డా. నరేందర్‌కుమార్ ప్రసంగిస్తూ పెయిన్ క్లీనిక్ లక్ష్యం సామాన్య ప్రజలకు ఉచితంగా ,సమగ్ర నొప్పి నిర్వహణ సేవలు అందించేందుకు ఎంతో దోహదం చేస్తుందన్నారు. ధీర్ఘకాలిక,సంక్లిష్ట నొప్పులతో బాధపడుతున్నవారు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందలేని రోగులకు ఇక్కడి పెయిన్ క్లీనిక్ ఎంతో ఉపశమనం కలిగిస్తుందన్నారు. ఈ క్లీనిక్ ఆధునీక నిర్ధారణ,చికిత్సా పరికరాలు,అమర్చబడి ఉండడంవల్ల,రోగుల చికిత్సకు బహుళ విభాగాల నిపుణుల సహకారంతో సమగ్ర పద్ధతిలో సేవలు అందించబడతాయన్నారు. ఇది ప్రభుత్వ వైద్య రంగంలో నొప్పి నిర్వహణలో ఉన్న లోటును తీర్చేందుకు ఈ కేంద్రం ఎంతో దోహదం చేస్తుందన్నారు. ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్ మాట్లాడుతూ ఈ కేంద్రం ఏర్పాటుకు ఆనేక దాత సహకారంవల్ల సాధ్యం అయిందని,,విదేశాల్లో నివస్తున్న భారతీయ వైద్యులు(ఎన్.ఆర్.ఐ.)లు,పరికరాలు,నైపుణ్యం,నిధులను అందించి ఎంతో సహకరించారని,ఈ మహత్తర కార్యక్రమంలో ప్రధానంగా ఎన్.ఆర్.ఐ.లు డా. సురేందర్ సందెల్లా,డా. రామ్ పసుపులేటి,ప్రొ.జె.పద్మావతి,రఘువేందర్ రాయ్,చంద్రకళా హరిప్రసాద్, శ్రీహరి ప్రసాద్ గోపికిషన్‌తోపాటు రోగి సహాయత ట్రస్ట్‌లు అందించిన సహకారం ఎంతో మర్చిపోలేనిదన్నారు. ఈ కేంద్రం ఏర్పాటుకు దాతల్లో చాలా మంది అమెరికా, ఇతర అంతర్జాతీయ స్థాయి ఆరోగ్య వ్యవస్థల్లో తగిన శిక్షణ పొందినవారు,తమ అంతర్జాతీయ అనుభవాన్ని,పరిజ్ఞానాన్ని స్థానిక వైద్య రంగానికి అందించేందుకు ముందుకు వచ్చినందుకు వారందరికి తమ ఆసుపత్రితరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్.ఎం.ఓ.లు,డాక్టర్లు,నర్సులు,నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్రో ఛార్జీలను తగ్గించాలి వామపక్ష పార్టీ నేతల డిమాండ్




కాప్రా, మేజర్ న్యూస్: మెట్రో ఛార్జీలను తగ్గించాలని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో శనివారం ఉప్పల్ మెట్రో డిపో ముందు ధర్నా నిర్వహించా రు. పెంచిన మెట్రో ఛార్జీలను తగ్గించాలని సీపీఎం, సీపీఐ, సీపీఐ ఎంఎల్, న్యూ డెమాక్రసీ పార్టీల నినదించారు. అనంతరం యాజమాన్యానికి మెమోరండం సమర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి సత్యం, సెంట్రల్ సిటీ కార్య దర్శి ఎం.వెంకటేష్,ఎం. శ్రీని వాసరావు, దశరథ్, ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జె.వెంకన్న, సిపిఐ నాయకులు స్టాలిన్, యాదగిరి, శ్రీనివాస్ ,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు అన్వేషర్, స్వరూప, ప్రదీప్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు ఝూన్సీ,అనురాధ, అనసూ య, అరుణ,ఎం సిపిఐయు నాయకులు అనిల్ కుమార్, ఎస్యుసిఐ నాయకులు తేజ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు విజయ్ కుమార్, మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఎం.వినోద, జిల్లా కమిటీ సభ్యులు నరేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# నిజాయితీకి నిలువుటద్దం.. బండారి రాజిరెడ్డి

**సాయిజెన్ శేఖర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత**



కాప్రా, మేజర్ న్యూస్: నిజాయితీకి నిలువుటద్దం దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్ అన్నారు. శనివారం ఆయన ఆధ్వర్యం లో నాచారంలోని ఏఎన్ ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి సంతాప సభ జరిగింది. ఈ సందర్భం గా సాయిజెన్ శేఖర్ మాట్లా డుతూ...రాజకీయంగా తనకు ఓనమాలు నేర్పింది బండారి రాజిరెడ్డి అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...తన అన్న బండారి రాజారెడ్డి చూపిన బాటలోనే నడుస్తూ నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని తెలిపారు . పలువురు నాయకులు మాట్లాడుతూ...రాజకీయ నాయకులు ఎందరో వుద తారు.. పోతారు. కానీ రాజి రెడ్డి జనంం ఒక చరిత్ర అని పలువురు కొనియాడారు. రాష్ట్ర చరిత్రలోనే ఏ నాయకునికి ఇంత పెద్ద ఎత్తున సంతాప సభలు ఏర్పాటు చేసిన దాఖలాలు లేవని వారన్నారు.

# వైభవంగా శ్రీస్వామివారి బ్రహ్మోత్సవాలు..!



ముషీరాబాద్,మేజర్ న్యూస్ ః 1945 లో గుడిదేవుని జంగయ్యగౌడ్ చే శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం(చిక్కడపల్లి)నిర్మించబడింది. అలివేలుమంగ అమ్మవారు,సీతారామలక్ష్మణ సమేత రామాలయం కూడా శ్రీవారి ఇరుప్రక్కల ఏర్పాటు చేసారు. ఆలయప్రాంగణంలో శ్రీఆంజనేయస్వామి,నవగ్రహాలు, శివలింగం,విఘ్నేశ్వరుడు, పార్వతీ అమ్మవారి విగ్రహాలను చూడవచ్చు. ఈ ఆలయం 1981లో దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోకి వచ్చింది. ఆలయ వ్యవస్థాపక వంశీయుడు జి.రాజేంద్రనాథ్ గౌడ్ నేతృత్వంలో ఆలయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు భక్తుల సౌకర్యార్థం జరిగాయి. తదనంతరం ఆయన కుమారులు జి.శ్రీనాథ్‌గౌడ్ చే ఆలయ అభివృద్ధి వేగంగా జరుగుతుంది. 1996లో ఆలయ 50వ వార్షిక వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈనెల 12న ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు ఈనెల 20 వరకు నిర్వహిస్తారు. శ్రీపాంచరాత్రాగమ శాస్త్రప్రకారం క్షేత్ర సాంప్రదాయకంగా జపహోమ,పూజ,అర్చనాది సేవలతో ధార్మిక ఆధ్యాత్మిక కార్యక్రమాలను ప్రతిరోజు ఈ బ్రహ్మోత్సవాల్లో నిర్వహిస్తున్నారు. శ్రీవారి గరుడ వాహన సేవ చిక్కడపల్లి శ్రీనివాసపురంలో తిరువీధుల గుండా వేద మంత్రోచ్చారణతో మంగళ వాయిద్యాలతో అత్యంత వైభవంగా ఊరేగించబడింది. సుప్రభాత సేవ, పుణ్యాహవాచనము, బిందె తీర్థము,,హననము,వేదపారాయణము,పల్లకీసేవ,హానివేదన,హారతి,మంత్రపుష్పము,తీర్థప్రసాదాల వితరణ ..తదితర కార్యక్రమాలను రోజంతా నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయశాఖ కార్యనిర్వహణాధికారిణి,అసిస్టెంట్ కమిషినర్ అన్నపూర్ణ, ఆలయ వ్యవస్థాపక వంశీయులు జి.శ్రీనాథ్‌గౌడ్ బ్రహ్మోత్సవాలను సమన్వయం చేస్తున్నారు.

# రక్తపోటు దినోత్సవం సందర్భంగా... అవగాహన ర్యాలీ




కాప్రా, మేజర్ న్యూస్: ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా శనివారం జమ్మిగడ్డ లోని కుషాయిగూడ ప్రాథమిక ఆర్యోగ కేంద్రం ఆసుపత్రి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్య ఆర్యోగ్య శాఖాధికారి డాక్టర్ ఉమాగౌరి మాట్లాడుతూ... అధిక రక్తపోటు సైలెంట్ కిల్లర్ అన్నారు. తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారానే దీనిని కంట్రోల్ లో ఉంచుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ ర్యాలీలో ఎన్ సీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మల్లీశ్వరి, ప్రోగ్రాం ఆఫీసర్లు డా.గీత, డా.శ్రీదేవి, డా. కౌశిక్, డా. వినోద్, కుషాయిగూడ పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమాదేవి, కవిత, సుశీల, శ్యామ్ సుందర్, ప్రకాష్, శ్రావణి మరియు ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

# ఓపెన్ ప్లాట్లలో చెత్త వేస్తే రూ 25 వేల జరిమానా

## డాక్టర్ కె.మంజుల,మల్కాజిగిరి సర్కిల్ ఉప వైద్యాధికారిణి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఓపెన్ ప్లాట్లలో చెత్త వేస్తే అట్టి వారిని గుర్తించి రూ 25 వేల వరకు జరిమానా విధిస్తామని జీహెచ్ఎంసీ మల్కాజిగిరి సర్కిల్ ఉప వైద్యాధికారిణి డాక్టర్ కె మంజుల తెలిపారు.శనివారం 137 వినాయక నగర్ డివిజన్ ఆకుల నారాయణ కాలనీలొ బహిరంగ చెత్త వేసే ప్రాంతంలో సీసీ కెమెరా ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ... ఆకుల నారాయణ కాలనీ కమ్యూ నిటీ హాల్ వద్ద రాత్రి సమయంలో కాలనీ కూడలిలో వివిధ పనులకై జీవనాధారం కోసం ఇతర ప్రాంతాలు బీహార్ ఒరిస్సా తదితర ప్రాంతాల వారు రాత్రి సమయంలో తమ ఇంటిలోని చెత్తను వివిధ ప్రాంతాలలో వేసి అపరిశుభ్రం గా తయారు చేస్తున్నట్లు ఫిర్యాదులు అందా యని తెలిపారు. అట్టి వారిని గుర్తించుటకై మైకుతో కూడిన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించి,మారక పోతే వారికి రూ.1000/- వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తామని ఆమె హెచ్చరించారు. పట్టణంలో చెత్త వేయు ప్రాంతాలను సీసీ కెమెరా, విత్ మైకుల ద్వారా వినూత్న కార్యక్ర మం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పి స్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమం ద్వారా సత్ఫలితాలు వస్తున్నాయని, చాలా వరకూ బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయుట మానేశా రన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిలోని చెత్త ను స్వచ్ఛ ఆటో టిప్పర్ కు ఇవ్వాలని కోరా రు. అదే విధంగా రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసో సియేషన్ వారి సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అందుకు మల్కాజిగిరి రెసిడెన్షియ ల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ముందుకు రావాలని కోరారు. ఆకుల నారాయణ కాల నీలో సీసీ కెమెరా, విత్ మైక్ ఏర్పాటు చేయ టానికి ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని, ఎంతో కృషి చేసిన శానిటరీ సూపర్వైజర్ చింత శ్రీనివాస్ ను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆకుల నారాయణ కాలనీ వెల్ఫేర్ అసోసియే షన్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, వెంకట నారా యణ వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ ట్రెజరర్ హను మంతు జాయింట్ సెక్రటరీ నరేందర్, స్థానిక జిహెచ్ఎంసి సూపర్వైజర్స్ సంగీత తదితరు లు పాల్గొన్నారు.



కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో.....

## ఘనంగా రవి కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి ఇంచార్జి రవి కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు శనివారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ నగర్ లోని కార్పొరేటర్ కార్యాలయంలో బీజేపీ పార్టీ ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి రవి కుమార్ యాదవ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ బీజేపీ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు.అనంతరం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ రవి కుమార్ యాదవ్ రాష్ట్ర రాజకీయాల్లో ఒక స్పష్టమైన దిశా నిర్దేశకులు ఎదుగుతున్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అని పేర్కొన్నారు.అలాగే పలువురు నేతలు కూడా రవి కుమార్ యాదవ్ నాయకత్వ లక్షణాలను కొనియాడుతూ, ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలపడుతుందని అభి ప్రాయపడ్డారు.రవి కుమార్ యాదవ్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరె న్నో జరుపుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కోరుకున్నారు.ఈ కార్య క్రమంలో ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు, సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, యువకులు, అభిమానులు పాల్గొన్నారు.

## 20న సెంట్రల్ లేబర్ ఆఫీసు ముందు ధర్నా



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ జాతీయ కార్మిక సంఘాల తెలంగాణ శాఖల సమావేశం ఏఐటియుసి రాష్ట్ర కార్యాలయం, హిమాయత్‌నగర్‌లో ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు యం.డి.యూసుఫ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఏఐటియుసి, సిఐటియు, ఐఎఫ్‌టియు, టియుసిఐ నాయకులు పాల్గొన్నారు. దేశంలో నెలకొన్న పరిస్థితులు, యుద్ధవాతావరణం దృష్ట్యా కార్మిక సంఘాలు 20 న తలపెట్టిన దేశవ్యాపిత సమ్మెను వచ్చే జుల్కై 9కి వాయిదా వేశామన్నారు. రాష్ట్ర రాజధానుల్లో, జిల్లా కేంద్రాలలో ధర్నాలు/ నిరసనలు/ ర్యాలీలు నిర్వహించాలని ఇచ్చిన పిలుపుపై చర్చించిన కార్మిక సంఘాలు ఈనెల 20 న రద్దు చేసిన కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని సెంట్రల్ లేబర్ ఆఫీసు, విద్యానగర్ వద్ద ధర్నా నిర్వహించి లేబర్ అధికారులకు మెమోరాండం సమర్పించాలని నిర్ణయించాయి. ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశం, రాష్ట్ర నాయకులు టి.నర్సింహ్మారెడ్డి, బి.వెంకటరాజం, బిహెచ్ఇఎల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి కుమార స్వామి, ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్, టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం, ఉపాధ్యక్షురాలు ఎస్.ఎల్.పద్మలి పాల్గొన్నారు.

## వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ లో స్థానం దక్కించుకున్న కరాటే మాస్టర్ డాక్టర్ రాము



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :హస్తినాపురంలోని అగ్రికల్చర్ కాలనీ వాసులు డాక్టర్ రాము వరుసగా 108 కార్లను తన చేతిపై ఎక్కించుకొని వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ లో చోటు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు ఆధ్వర్యంలో కాలనీ వాసులు వారిని సత్కరించి సంబరాలు నిర్వహించారు. శనివారం కాలనీ పర్యటనకు వచ్చిన తెలంగాణ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. గత రెండు దశాబ్దాలుగా కరాటే విద్యలో కోచింగ్ ఇస్తూ , నేడు అరుదైన వండర్ బుక్ ఆఫ్ రికార్డును సొంతం చేసుకున్న కరాటే మాస్టర్ డాక్టర్ రామును శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే లో శిక్షణ శారీర దారుఢ్యం తో పాటు ఆత్మ రక్షణకు దోహదపడుతుందని, శిక్షణ తరగతులు నిర్వహిస్తూ జీవితంలో మరిన్ని రికార్డులను సొంతం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు దేంది శశిధర్ రెడ్డి, నాయకులు దే రింగుల కృష్ణ , ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## థైరాయిడ్ వాపుతో.. రక్తనాళాలకు తీవ్ర ఒత్తిడి

### సంక్లిష్ట శస్త్రచికిత్సతో నయం చేసిన కిమ్స్ వైద్యులు



హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):గొంతు దగ్గర ఉండే థైరాయిడ్ వాపు వల్ల గుండెను , ఊపిరితిత్తులను, ప్రధాన రక్తనాళాలను కూడా తీవ్ర ఒత్తిడికి గురి చేస్తుండడంతో ఇబ్బంది పడుతూ ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్న 35 ఏళ్ల మహిళకు కొండాపూర్ కిమ్స్ ఆస్పత్రిలో సంక్లిష్టమైన శస్త్రచికిత్స చేసి నయం చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ,ఆస్పత్రికి చెందిన థొరాసిక్ సర్జన్ డాక్టర్ సి. రోహన్ రెడ్డి తెలిపారు."35 ఏళ్ల వయసున్న ఆ మహిళ ఊపిరి అందక ఇబ్బంది పడుతూ ముందుగా వేరే ఆస్పత్రులకు వెళ్లారు.అక్కడ పరీక్షలు చేసినప్పుడు ఎదలో కుడివైపు పైభాగంలో ఒక భారీ కణితిలా కనిపించింది. బయాప్సీ పరీక్షలో భారీ థైరాయిడ్ కణంలా అనిపించడంతో ఆమెను కొండాపూర్‌లోని కిమ్స్ ఆస్పత్రికి పంపించారు. ఇక్కడ మరిన్ని పరీక్షలు చేయగా, ఆమెకు చాలాకాలం నుంచి థైరాయిడ్ వాపు సమస్య ఉందని, అది క్రమంగా మెడ నుంచి కిందికి వెళ్లి ఎద భాగాన్ని ఆక్రమించిందని తెలిసింది. ఆమె కుడివైపు ఊపిరితిత్తులు, గుండె, ప్రధాన రక్తనాళం.. ఇవన్నీ ఆక్రమిస్తూ రెట్రోస్టెర్నల్ గాయిటర్‌గా రూపొందింది. పెద్ద శస్త్రచికిత్స చేయాలని చెప్పాం. దాదాపు 15 సెంటీమీటర్ల పొడవున్న కణితి.. కుడివైపు పై ఊపిరితిత్తిని, గుండెను, ఒక ప్రధాన నరాన్ని బాగా నొక్కేస్తోంది. అత్యంత చాకచక్యంగా వ్యవహరించి, నైపుణ్యం తో ఆ కణితిని జాగ్రత్తగా తొలగించాం. దాంతో ఆమెకు రక్తప్రసరణ మొత్తం సాధారణ స్థితికి చేరుకుంది.శస్త్రచికిత్స అనంతరం ఆమె కోలుకుంటుండడంతో వారం రోజుల తర్వాత డిశ్చార్జి చేశాం" అని డాక్టర్ రోహన్ రెడ్డి తెలిపారు. ఈ శస్త్రచికిత్సలో ఇంకా ఎండోక్రైన్ సర్జన్ డాక్టర్ రమ్య వలివేరు, గుండె శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ నిసర్గ, డాక్టర్ వినీత్, వాస్క్యులర్ సర్జన్ డాక్టర్ వెంకటేశ్ బొల్లినేని తదితరులు పాల్గొన్నారు.

# సీడీ ఆవిష్కరణ..




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :వేములవాడ మదన్ మోహన్ కార్యాలయంలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల వారి ఆరాధన సందర్భంగా ప్రముఖ జానపద గాయకులు, రచయిత బి.విద్యానందాచారి ఆరాధన ప్రత్యేక గీతాన్ని రాసిరిలీజ్ చేయడం జరిగింది. ఈ పాటను వీటీవీ మ్యూజిక్ అనే యూట్యూబ్ చానెల్ లో రిలీజ్ చేయడం జరిగింది.ఇంత క్లారిటీగా ఆరాధనా గీతం ఇదే మొదటి పాట కావడం అభినందించాల్సిన విషయం. ఈ పాట ప్రతిఒక్కరు వినదగిన పాట.అని వేములవాడ అన్నారు.

ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ /విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా. వేములవాడ మదన్మోహన్ గారు,ఉపాధ్యక్షుడు రాళ్ల బండి విష్ణు పుల్లోజి అశోక్ చారి గారు, శ్రీనివాస్ చారి , అందిపురం శ్రీధర్ , రాళ్ళబండి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో సమావేశం ఏర్పాటు చేయాలి : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జలమండలి, పెన్షన్స్ విభాగాల అధికారులతో అత్యవసర సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలని మల్కా జిగిరి కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. శనివారం మల్కా జిగిరి జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాల యంలో డిప్యూటీ కమిషనర్ రాజు, డిఈ మహేష్, ఏఈ నవీన్, రమేష్ లతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొ న్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లా డుతూ..డ్రైనేజీ, నాలా మురుగు శుద్ధి చేయా లని కోరారు. అదే విధంగా పెన్షన్స్ రాక అనేక మంది ఇబ్బంది పడుతున్నారని, సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేయాల ని కోరారు. డ్రైనేజ్ లీకేజీ వల్ల వచ్చే మురుగు సమస్యలు, జిహెచ్ఎంసి వాళ్ళ మీద వేసి, వాటర్ వర్క్స్ వారు నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారని అధికారులు సమాధానమిచ్చారు.

# రవీంద్రభారతిలో గజల్ గానామృతం అద్భుతం



రవీంద్రభారతి, మేజర్‌న్యూస్: శనివారం సాయంత్రం రాజా వాసిరెడ్డి ఫౌండేషన్ పది గజల్‌ల సంపుటాల పండుగ .. మహా గజల్ గానం కార్యక్రమాన్ని నిర్వహించించింది. తెలంగాణా భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జరిగిన ఈ సభలో ఛాంపియన్ ఆఫ్ గజల్స్,ఛాంపియన్ ఆఫ్ క్రియేటివిటి, గ్రేట్ ఎచ్చీవర్ అనే వరల్డ్ రికార్డ్స్‌తో, పది గజల్‌ల సంపుటాల రచనతో భారతదేశ గజల్ చరిత్రలో నూతనాధ్యాయానికి నాంది పలికిన గజల్ వాగ్గేయకారిణి రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి పలుకులతో ప్రారంభమై వినూత్నంగా ప్రతిష్ఠాత్మకంగా రస భరితంగా అతి ఘనంగా నిర్వహించబడిన మహా గజల్ గానం కార్యక్రమంలో ఆరుగురు గాయనీ గాయకులు పాల్గొన్నారు. వీరిలో ఏఐఆర్ గ్రేడ్, గ్రేడ్ బిపొందిన సంగీత విద్వాంసులు గాయకులైన ప్రభాకర్, లక్ష్మీ భవాని, రుక్మిణి, శాంతి నిర్మలతో పాటు మరో ఇద్దరు కొత్త వారు శారద,నాగలక్ష్మి కూడా పాల్గొన్నారు. తెలుగు గజల్ పరివ్యాప్తి కోసం ఇంత వరకు గజల్ కవులెవరూ చేయని కార్యక్రమాలను నిర్వహించి గజల్ క్వీన్‌గా నిలిచి రికార్డులెన్నో నెలకొల్పిన రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి రచించిన తెలుగు గజళ్ళలోని హృద్యమైన భాషని, అందమైన భావుకతను, సౌందర్య కవితాత్మకతను, మహత్తును గాయకులు తమ గళాలలో అత్యద్భుతంగా శ్రోతల హృదయాలకు హత్తుకునేలా ఓ మధుర జ్ఞాపకంగా మిగిలి పోయేలా గానం చేశారు. రొటీన్‌కు భిన్నంగా జరిగిన ఈ సభ ఆహూతులందరినే కాక లైవ్‌లో విన్నవారికి ఉత్సాహం ఉల్లాసం కలిగించిన సభ ఇది. చివరగా గాయనీ గాయకులను గజల్ కవులు సురారం శంకర్, గజల్ కవయిత్రి విజయ గోలి, రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి ఘనంగా సన్మానించారు.

# తల్లికి వందనం

## అనన్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మదర్స్ డే
## తల్లి పాదాలు కడిగి అభినందించిన కుమార్తెలు
## సెల్ ఫోన్‌తో పిల్లలు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది




రవీంద్రభారతి, మేజర్‌న్యూస్: మారుతున్న కాలానికి అనుగుణంగా వస్తున్న టెక్నాలజీతో తల్లికి కూతుర్లు దూరం కావాల్సన పరిస్థితి వచ్చిందని కార్యక్రమంలో పాల్గొన్న తల్లులు ఆవేదన వ్యక్తం చేశారు.అనన్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మదర్స్ డే జరిగింది. ఈసందర్భంగా తమకు జన్మనిచ్చి పెంచి పోషించి ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు కారకులైన తల్లులకు రుణపడి ఉంటామని అనన్య ఫౌండేషన్ చైర్మన్ నవనీత అభిప్రాయపడ్డారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సెల్ ఫోన్‌తో పిల్లలు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలకు చిరుప్రాయంలోనే సెల్ ఫోన్ అలవాటు చేయడం మూలంగా రేడియేషన్ పిల్లల ఎదుగుదలకు ఇబ్బంది కలిగే ప్రమాదం ఉందన్నారు. సెల్ ఫోన్ మూలంగా ఎదిగే పిల్లలు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడాల్సిన ప్రమాదం కూడా ఉందన్నారు. ఈకార్యక్రమానికి విచ్చేసిన అతిథులు అనన్య ఫౌండేషన్ వారిని ఈకార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించినందుకు అభినందించారు. ఈకార్యక్రమంలో అనన్య ఫౌండేషన్ చైర్మన్ నవనీత, జనరల్ సెక్రెటరీ బెల్లం మాధవి, రాజేశ్వరి, విజయలక్ష్మి, జ్యోతి, కవిత, కల్యాణి, లక్ష్మీదుర్గ, గిడుగు కాంతిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే కాలంలో హైదరాబాద్‌లో ఆనేక ఇళ్లను నిర్మిస్తాం-రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా వివక్షతకు తావులేకుండా అర్హతనుబట్టి పారదర్శకంగా పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయిస్తున్నామని రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నాంపల్లి నియోజకవర్గంలోని భోజగుట్టలో 515 మందికి డబుల్ బెడ్ రూమ్‌లను లబ్దిదారులకు స్థానిక ఏమ్మెల్యే మాజీద్ హుస్సేన్,రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్,హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతోకల్సి లబ్దిదారులకు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ నిష్పక్షపాతంగా ఏక్కడకూడా రాజీ పడకుండా అర్హులైన అందరికి రెండు పడకల గదుల ఇళ్లను అందించడం జరుగుతుందని,రాండమైజేషన్ ప్రక్రియద్వారా వికలాంగులు,ఒంటరిర మహిళలకు కింది ఫ్లోర్‌లలో కేటాయించడం జరిగిందన్నారు. ఇళ్ళ పట్టాలకు సంబంధించి రాండమైజేషన్ జరిగిందని, అర్హతలు క్యాటగిరిల వారిగా ఇండ్లు లబ్దిదారులకు అందుతాయన్నారు. భోజగుట్టలో ఇళ్లు పొందిన వారు అందరికి అవగాహన కల్పించడంతోపాటు ఆ ప్రాంత ప్రజల్లోకూడా లబ్దిదారులకు అవగాహన కల్పించాలన్నారు. పట్టాలు పొందిన ప్రతి ఒక్కరికి ఆరు నెలల్లో 73 బ్లాక్స్ నిర్మించి,1800 మందికి అందిస్తామన్నారు. ఈ ప్రాంతంలో కొంత మంది ఇళ్ళ నిర్మాణం చేపట్టకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని,ఇబ్బందులకు గురిచేస్తున్న వారిమీద ప్రభుత్వం కఠినంగా వ్యవహారిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లో 60వేలకుపైగా ఉద్యోగాలు ఇచ్చామని,పెండింగ్‌లో ఉన్న 26వేల ఇళ్ళను పూర్తిచేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి,డి.ఆర్.ఓ. వెంకటాచారి,హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కె. రామకృష్ణ ,ఆసిఫ్‌నగర్ మండల తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతి,మండల,బల్దియా అధికార సిబ్బంది,లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పడ్డానండి ప్రేమలో మరి....!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : శ్రీరాజరాజేశ్వరి మ్యూజికల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో గానరత్న టి.గోవిందరావు సంగీత సారధ్యంలో 'పడ్డానండి ప్రేమలో మరి..విడ్డూరంగా ఉందిలే ఇదీ'శీర్షికన సినీసంగీత విభావరి త్యాగరాయ గానసభళో నిర్వహిం చారు.ఆర్. శైలజ,శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది.సుం దరరావు,సీహెచ్ త్రినాథరావు, ఎం. మనోహర్,సా యికుమార్, రాధారాణి , వాణి, వర్ధిని,వసంత, దీప్తి,నూతన,పద్మారాణి, ఉమామహేశ్వరరావు ,పీఎస్‌కేరావు, నీలకంఠం,, ఎం.యాదగిరితదితరులు సినీగీతాలను ఆలపించారు

# వరద నీటి కాలువ నిర్మాణ పనులను పరిశీలించిన పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ



మియాపూర్,మేజర్ న్యూస్ : అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు. మియాపూర్ పరిధిలోని గాయత్రి ఎనక్లేవ్ కాలనీ నుండి బొల్లారం మెయిన్ రోడ్డు వరకు రూ 1 కోటి 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపడుతున్న వరద నీటి కాల్వ నిర్మాణ పనులను ఎమ్మెల్యే గాంధీ శనివారం కార్పొరేటర్ ఉప్పల పాటి శ్రీకాంత్, జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని వరద నీటి కాల్వ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ప్రతి కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నాం అని, సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు డీఈ దుర్గా ప్రసాద్ వర్క్ ఇన్స్పెక్టర్ నవీన్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మద్రపు గంగాధర్ రావు, తిరుపతి, శ్రీనివాస్ చౌదరి, నరేష్ నాయక్, శివ ముదిరాజ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు

ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# తిరంగా ర్యాలీలో సీతాఫల్‌మండి బీజేపీ నాయకులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫలమండి నుండి తిరంగా ర్యాలీకి బయల్దేరిన బీజేపీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కంటెస్టెంట్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, కనకట్ల హరి, ఈ.వి. నరేష్, కంటెస్టెడ్ కార్పొరేటర్ కీర్తి హర్ష కిరణ సీతాఫలమండి మాజీ డివిజన్ అధ్యక్షుడు అంబాల రాజేశ్వర్, హనుమంతు ముదిరాజ్, ప్రతాప్ కుమార్ స్వామి, సత్యనారాయణ, అచ్చయ్య, కన్నా అభిరామ్, రామ్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# రెనోవా హాస్పిటల్స్‌లో ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



హైదరాబాద్,మేజర్ న్యూస్(సిటీ ప్రతినిధి): వైద్య రంగంలో నర్సుల సహకారాన్ని గుర్తించే లక్ష్యంతో ప్రపంచ వ్యాప్తంగా ఏటా మే 12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని నిర్వహిస్తారు .వైద్యులతో కలిసి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించడంలో వారు చేస్తోన్న కృషి,అన్ని సమయాల్లో రోగికి తోడు గా ఉంటూ జబ్బును నయం చేయడంలో వారి పాత్రపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈరోజు ముఖ్య ఉద్దేశం. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం లో భాగంగా మే 17న, రెనోవా హాస్పిటల్స్, హైదరాబాద్ కొంపల్లిలో , రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్,డాక్టర్ శ్రీధర్ పెద్దిరెడ్డి, చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ఆధ్వర్యంలో,రోగుల పట్ల అంకితభావంతో సేవలందిస్తున్న నర్సులను ఘనంగా గౌరవించింది. వారి సేవలు ఎంతో విలువైనవని ప్రశంసించింది. తమ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న ఈ వైద్య సిబ్బందికి రెనోవా హాస్పిటల్స్ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి అభినందనలు తెలిపారు.నర్సులు స్వయం గా సంప్రదాయ నృత్యాలు, సంగీత ప్రదర్శనలు, ప్రదర్శించారు.ముందుగా ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం హాస్పిటల్ నర్సులతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రెనోవా మిడ్ లెవల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ సిఈఓ డా. రాధాకృష్ణ రావు సాగి మాట్లాడుతూ ..."నర్సులు ఆరోగ్య వ్యవస్థకు వెన్నెముక వంటివారు. వారి సంక్షేమం మాకు అత్యంత ప్రాధాన్యమైనది.ప్రతి నర్సు భద్రమైన, ప్రోత్సాహ కరమైన వాతావరణంలో ఎదగాలని, ప్రతి రోగికి మంచి వైద్యం అందించాలని కోరుకుంటున్నాం అని తెలిపారు. ఈ సందర్భంగా, రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సిఓఓ రవీంద్రనాథ్ మాట్లాడుతూ ... ఈ ఏడాది నినాదం మన నర్సులు, మన భవిష్యత్తు". నర్సులు ఆరోగ్య సంరక్షణ వ్యవస్థకు గుండె వంటివారు. వారి ఆరోగ్యం మాకు చాలా ముఖ్యం. వారి అసాధారణమైన కృషిని ఇవాళ గుర్తు చేసుకుంటూ వారికి నిరంతరం మద్దతునిస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డా. కె. కృష్ణ మోహన్, డైరెక్టర్,సీనియర్ కన్సల్టెంట్ జనరల్, లాపరోస్కోపిక్ సర్జన్, డా. ఎస్. శ్రీనాథ్, డైరెక్టర్, కన్సల్టెంట్ న్యూరో సర్జన్, డా. అరుణ్ దేవ్, సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్, డా. నితిన్ రెడ్డి, కన్సల్టెంట్ జనరల్ ఫిజీషియన్, డా. మహాదేవ్, సీనియర్ జనరల్ మేనేజర్, ఇతర వైద్యులు ,నర్సింగ్, పారామెడికల్, అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హెరిటేజ్ ఫుడ్స్ రికార్డు లాభాలు నికర ఆదాయం డబ్బైఏడు శాతం పెరుగుదల

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ మార్చి 31 2025తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి గాను రికార్డు స్థాయిలో రూ 41,346 మిలియన్ల ఆదాయాన్ని నమోదు చేసింది ఇక నికర లాభం ఏడాది ప్రాతిపదికన 77 శాతం పెరిగి రూ 1,883 మిలియన్లకు చేరింది పెరుగు పనీర్ విభాగాల్లో విలువ ఆధారిత ఉత్పత్తులు మార్కెట్లో ప్రాధాన్యం పెరిగి టాప్-5 బ్రాండ్లలో స్థానం దక్కింది హెరిటేజ్ నోవాండీ ఫుడ్స్‌లో 8 కోట్లు 50 లక్షల రూపాయలతో మెజారిటీ వాటా కొనుగోలు చేసి కాంట్రాక్ట్ తయారీ మోడల్ వైపు అడుగులు వేసింది పాల సేకరణ దశలో సంవత్సరానికోసారి పది దశల 4 శాతం పెరుగుదలతో సగటు రోజుకు ఒకటిన్నర మిలియన్ లీటర్లకు చేరుకుంది వేతనాల ముందు వడ్డీలు పన్నులు మరియు మూలధన వ్యయాలను మినహాయించే ముందు లాభం 3300 పదిమంది మిలియన్లకు చేరింది ఇది సంవత్సరానికి 88 శాతం వృద్ధిని చూపింది లాభ మార్జిన్ 8 శాతం ఉండగా ఇది 248 బేసిక్ పాయింట్ల వృద్ధిని నమోదు చేసింది విలువ ఆధారిత ఉత్పత్తుల ఆదాయం 11 శాతం పెరిగి రూ 3,362 మిలియన్లకు చేరగా వాటి వాటా మొత్తం ఆదాయంలో 32 పాయింటు 5 శాతానికి చేరింది నెయ్యి వెన్న వంటి ప్యాకెజ్డ్ ఉత్పత్తులను కలిపిన విలువ ఆధారిత ఉత్పత్తుల ఆదాయం 18 శాతం పెరిగి రూ 4,198 మిలియన్లకు చేరింది వీటి వాటా 40 పాయింటు 6 శాతం సబ్సిడరీ హెరిటేజ్ న్యూట్రివెట్ లిమిటెడ్ ఆదాయం 15 పాయింటు 5 శాతం పెరిగి రూ 1,849 మిలియన్లకు చేరగా లాభం 147 శాతం పెరిగి రూ 124 మిలియన్లు అయ్యింది పాల విక్రయ పరిమాణం 4 పాయింటు 5 శాతం పెరిగి రోజుకు 1.16 మిలియన్ లీటర్లకు చేరింది లీటరుకు సగటు విక్రయ ధర రూ 255.6 చివరిగా నికర లాభం పెరగడాన్ని ప్రస్తుత మార్కెట్ వ్యూహం విలువ ఆధారిత ఉత్పత్తుల వృద్ధి మరియు తక్కువ పెట్టుబడితో నిర్వహణలోనూ పెట్టిన కృషి ఫలితంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రహ్మణి నారా వ్యాఖ్యానించారు.

# పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశీకృష్ణకు జరిగిన అవమానంపై

### జాతీయ మాల ఐక్యవేదిక గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ కరింగాల మారుతి ఆగ్రహం...



హైదరాబాద్,మేజర్ న్యూస్: స్థానిక ఎంపీ అయిన వంశీకృష్ణను దళితుడు అనే నేపంతోనే పుష్కరాలలో ఆహ్వానించ లేదని, ఇన్విటేషన్ లో ఆయన ఫోటో పెట్టకుండా ప్రోటోకాల్ ను విస్మరించారని మారుతి ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాదాయ శాఖ అధికారులు కావాలనే ఇలా చేశారు కాబట్టి కమిషనర్ని మరియు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని మారుతి డిమాండ్ చేయడం జరుగుతుంది. ఇది యావత్ దళిత జాతిపై జరిగిన వివక్ష అని, ఇది బాధాకరమైన విషయమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి 24 గంటల సమయం ఇస్తున్నాం. బేషరతుగా గడ్డం వంశీకృష్ణను క్షమాపణ చెప్పి, ఈ నెల 26 వరకు పుష్కరాల్లో ఆయనకు అహ్వానించి, ప్రోటోకాల్ పాటించాలని, లేనిపక్షంలో దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని మారుతి అనడం జరిగింది.

# గోకుల్ టవర్స్ ఎదుట గుర్తుతెలియని వ్యక్తి మృతి



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : పంజాగుట్ట పోలీస్ స్టేషన్ గోకుల్ టవర్స్ ఎదుట గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పెట్రోల్ కార్-2 కు వచ్చిన డయల్ 100 సమాచారం మేరకు, గోకుల్ టవర్స్ ఎదుట ఒక గుర్తు తెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడిపోవడం గమనించబడింది. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు, పరిస్థితిని అంచనా వేసి బాధితుని మెరుగైన వైద్యం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.ఆయన గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, మృతుడు సుమారు 55 సంవత్సరాల వయస్సున్నవారిగా అంచనా వేయబడింది. ఆయన బంధువులు లేకుండా, నిమ్స్ ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో జీవనం సాగిస్తున్నారని సమాచారం మేరకు దర్యాప్తు చేస్తున్నారు.ఈ ఘటనపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. మృతుడి గుర్తింపు ఇంకా తెలియరాలేదు. అతని గురించి ఏవైనా సమాచారం తెలియజేయగలిగే వారు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని, లేదా దర్యాప్తు అధికారికి సమాచారం అందించాలని పోలీసులు ప్రజలను కోరుతున్నారు.

# గుండెపై గురిపెడుతున్న రక్తపోటు ఆరోగ్య భారతావనిలో సగం మందికి ముప్పు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా అపోలో ఆసుపత్రులు దేశంలో పెరుగుతున్న రక్తపోటు సమస్యపై దృష్టి సారించాయి. దాదాపు 30శాతం మంది భారతీయ వయోజనులు అధిక రక్తపోటుతో బాధపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. ఇది గుండె జబ్బులు, పక్షవాతం, కిడ్నీ ఫెయిల్యూర్, అకాల మరణాలకు ప్రధాన కారణమవుతోందని తెలిపింది. ఈ సమస్య తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ చాలామందికి తమకు రక్తపోటు ఉందనే విషయం తెలియడం లేదని, ఇది జాతీయ ఆరోగ్య సంరక్షణ ప్రాధాన్యతల్లో మార్పు రావాల్సిన అవసరాన్ని తెలియజేస్తుందని పేర్కొంది.

భారత్‌లో పెరుగుతున్న రక్తపోటు భారం

తాజా అధ్యయనాల ప్రకారం, దాదాపు 30 కోట్ల మంది రక్తపోటుతో బాధపడుతున్నారు. వీరిలో దాదాపు సగం మందికి తమ పరిస్థితి గురించి అవగాహనలేదు. ముఖ్యంగా యువకుల్లో ఈ సమస్య అధికంగా కనిపిస్తోంది. 2024లో 45 ఏళ్లలోపు వారిలో 26 శాతం మందికి అధిక రక్తపోటు ఉన్నట్లు నిర్ధారణ అయింది. అపోలో హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ "భారత్ అనేక ఆరోగ్య సంక్షోభాలను అధిగమించింది. ప్రతి విజయం అవగాహన, సామూహిక ప్రయత్నం ద్వారానే సాధ్యమైంది. అపోలో హాస్పిటల్స్‌లో నివారణే మొదటి సూచన అని మేము నమ్ముతాము. అపోలో ప్రోహెల్త్ వంటి కార్యక్రమాల ద్వారా మేము 2.5 కోట్ల స్క్రీనింగ్‌లను నిర్వహిస్తున్నాం. రక్తపోటు పర్యవేక్షణ మెరుగుపచడం, విధానపరమైన మద్దతును బలోపేతం చేయడం, సాధారణ స్క్రీనింగ్‌లను జాతీయ ప్రాధాన్యతగా మార్చడం మా లక్ష్యం. ప్రతి భారతీయుడు ఆరోగ్యంగా ఎక్కువకాలం జీవించాలని మేము కోరుకుంటున్నాము" అని అన్నారు. ముఖ్యంగా హైదరాబాద్ (68%), ఢిల్లీ (65%) వంటి ప్రధాన నగరాల్లో రక్తపోటు వ్యాప్తి ఎక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఇది దీర్ఘకాలిక ఒత్తిడి, నిశ్చలమైన జీవనశైలి వంటి 'పట్టణ జీవనశైలి' గుండె సంబంధిత ప్రమాదాలను పెంచుతోందని సూచిస్తోంది. అపోలో హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ డాక్టర్ ప్రీతారెడ్డి మాట్లాడుతూ "రక్తపోటు వయస్సు లేదా జన్యుపరమైన కారణాలకు మాత్రమే పరిమితమైన వ్యాధి కాదు. ఇది యువ పట్టణ జనాభాలో నిశ్శబ్దంగా వ్యాపిస్తున్న మహమ్మారిగా మారుతోంది. కేవలం రక్తపోటును కొలవడం మాత్రమే కాదు, ఒక వ్యక్తి సమగ్ర హృదయ సంబంధిత ప్రమాదకారకాలను అర్థం చేసుకోవడం సవాలు. మనం కేవలం కొన్ని కొలమానాలపై దృష్టి పెట్టకుండా బయోమార్కర్ల సమగ్ర అవగాహనను పెంపొందించుకోవాలి. స్వల్ప అసమతుల్యతలు కూడా తీవ్రమైన అంతర్లీన పరిస్థితులకు ప్రారంభ సంకేతాలు కావచ్చు" అని అన్నారు.

# మ్యాన్ హోళ్ల లో పరుపులు ..బెడ్ షీట్లు

### తొలిగించిన జల మండలి సిబ్బంది

మలక్పేట్,మేజర్ న్యూస్: మలక్పేట్ లోని కొన్ని మ్యాన్ హోళ్ల లో పరుపులు, బెడ్ షీడ్ లను జల మండలి అధికారులు గుర్తించారు. వారు మలక్పేట్, నల్గొండ %ఇ% రోడ్ పరిసర ప్రాంతాల్లో మురుగు ప్రభావం తీరు పై తనిగీలు నిర్వహించగా మ్యాన్ హోళ్ల లో ఇవి బయట పడ్డాయి. జెట్టింగ్ యంత్రాన్ని ఉపయోగించి పూడికను తొలిగించి మురుగు నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చేశారు.

ఇకపై మ్యాన్ హోళ్ల లో చెత్త, వ్యర్థాలు వేసే వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని అధికారులు హెచ్చరించారు.

# అమెరికా పర్యటన ఫల ప్రదం కావాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అమెరికా పర్యటనకు వెళ్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను గోషామాల్ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆర్ వి మహేందర్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు పూల బొకేను అందజేసి హ్యాపీ జర్నీ అన్నారు. అమెరికా పర్యటన ఫలప్రదం కావాలని ఆకాంక్షించారు.తిరిగి వచ్చి రెట్టించిన ఉత్సాహంతో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పని చేయాలని కోరారు.

# బత్తులకు అభినందన



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్ భారత రాష్ట్ర సమితి ప్రచార కార్యదర్శి బత్తుల కిరణ్ కుమార్ జన్మదిన సందర్భంగా భారత రాష్ట్ర సమితి రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహ గారు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గాంధీనగర్ డివిజన్ అధ్యక్షులు ముచ్చకుర్తి ప్రభాకర్ ప్రధాన కార్యదర్శి పోతుల శ్రీకాంత్ పున్న సత్యనారాయణ ఎర్రం శ్రీనివాస్ గుప్త రచ్చ నరేష్ సాయి యాదవ్ సాయి శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మౌలాలి డివిజన్ అభివృద్ధికి రూ 5 కోట్ల నిధులు మంజూరు చేయాలి : గున్నాల చంద్రశేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ అభివృద్ధి పనులు కోసం సుమారు రూ 5 కోట్ల నిధులను మంజూరు చేయాలని మల్కాజిగిరి బీజేపీ సీనియర్ నేత గున్నాల చంద్రశేఖర్ యాదవ్ కోరారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రతిపాదన లేఖను శనివారం ఆయన, సికింద్రాబాద్ జోనల్ కమి షనర్ రవి కిరణ్ ను కలిసి అందజేశారు. ఈ సందర్భంగా గున్నాల చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ... మౌలాలిలోని ప్రధాన రహ దారులతో పాటుగా, మారుతీనగర్ మెయిన్ రోడ్డు, పీటీ కాలనీ, జెబీఆర్ స్కూల్ తో పాటు ఇలా 11 సీసీ రోడ్లకు నిధులు ఇవ్వాలని కోరారు.

# ప్రజలకు రక్షణగా నందనవనంలో పోలీస్ ఔట్ పోస్ట్ అవసరం

## ప్రభుత్వ స్థలాల కబ్జాను అరికడదాం : మధుయాష్కీ గౌడ్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :నందనవనంలో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయించి స్థానికులకు రక్షణ పరంగా ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తామని, ఇందుకు రాచకొండ పోలీస్ కమిషనర్ తో మాట్లాడుతానని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు. హస్తినాపురం డివిజన్లోని పలు కాలనీలలో శనివారం మధుయాష్కీ పర్యటించారు. జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పాటిల్, కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ లతో కలిసి నందనవనం, భూపేష్ గుప్తా నగర్ కాలనీలలో సమస్యలు తెలుసుకున్నారు. నందనవనం బస్తీ లో శ్మశాన వాటిక లో అభివృద్ధి పనులు నిలిచిపోయి తీరును వివరించగా సమస్య పరిష్కరించి తొందరగా పనులు పూర్తి అయ్యేలా చూడాలని జెడ్సీ కి సూచించారు. భూపేష్ గుప్తా నగర్ ప్రభుత్వ స్థలాన్ని కబ్జాల నుంచి కాపాడాలని స్థానికులు కోరారు. ఈ సందర్భంగా వివిధ కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు వచ్చి సమస్యలను వివరిస్తూ పరిష్కరించాలని వినతి పత్రాలను అందజేశారు. మధుయాష్కీ మాట్లాడుతూ స్థానికంగా యువత డ్రగ్స్ బారిన పడకుండా నివారించేందుకు కౌన్సిలింగ్ నిర్వహించి చర్యలు చేపడతామన్నారు. పోలీస్ ఔట్ పోస్టు ద్వారా మహిళలకు పూర్తి రక్షణ ఉంటుందన్నారు. ఖాళీ పార్క్ స్థలాలలో ఆట వస్తువులు, ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేసి పిల్లలకు, పెద్దలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేస్తామన్నారు. వ్యాధులు ప్రబలకుండా వర్షాకాలంలోపు డ్రైనేజీ , వరద నీటి, శానిటేషన్ తదితర అన్ని రకాల చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించినట్లు పేర్కొన్నారు. అక్కడక్కడ కొంత శానిటేషన్ సమస్యలు కనిపించాయని, సిబ్బంది కొరతను తీర్చి ప్రజలకు ఇబ్బందులు తొలగించేలా చూస్తామన్నారు. భూపేష్ గుప్తా నగర్ లోని ప్రభుత్వ స్థలానికి ప్రహరీ నిర్మించి కబ్జాల నుంచి రక్షిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో, వారికి మౌలిక సదుపాయాలు కల్పించడంలో ముందుంటుందని వివరించారు. జెఎన్ఎన్ యూ ఆర్ఎం ఇళ్ల వివాదాన్ని పరిష్కరించేందుకు ఇప్పటికే కలెక్టర్ తో మాట్లాడినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి , నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , దేరంగుల కృష్ణ , దుర్గయ్య గౌడ్, మెరుగు రమేష్ రెడ్డి , విజయ భాస్కర్ రెడ్డి,నాగార్జున రెడ్డి, గోపగాని లతా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చల్లని రాజా ఓ చందమామా..!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : చల్లని రాజా ఓ చందమామా! శీర్షికన త్యాగరాయగానసభలో సినీసంగీత విభావరి జరిగింది. ది జెయింట్స్ ఆధ్వర్యంలో వైయస్ రామకృష్ణ 60 వ పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. డా.వకుళాభరణం కృష్ణమోహన్‌రావు బీసీ కమిషన్ పూర్వ ఛైర్మెన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.వై.రామకృష్ణతో పాటు గంటి రామకృష్ణ,గంటి శైలజ,టి.వీణ-పాటలను ఆలపించారు.

## మాజీ ఎమ్మెల్యే బండారు రాజిరెడ్డికి ఘన నివాళి




కాప్రా, మేజర్ న్యూస్: ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, మాజీ టీటీడీ బోర్డు మెంబర్ కాప్రా మున్సిపల్ మాజీ చైర్మన్ బండారి రాజిరెడ్డి సంతాప సభ శనివారం హెచ్ బీ కాలనీ ఫేజ్-1 గ్రౌండ్లో నిర్వహించారు. ఈ సంతాప సభలో స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జరి పోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి తదితరులు హాజరై ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బండారు రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్త స్థాయి నుంచి మున్సిపల్ అధ్యక్షుడిగా, మున్సిపల్ చైర్మన్ గా, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మొదటి శాసనసభ్యులుగా ఎన్నికైనారని తెలిపారు. అనంతరం టీటీడీ బోర్డు మెంబర్ సభ్యులుగా పదవులు చేపట్టి ఉప్పల్ నియోజకవర్గం ప్రజలకు ఎనలేని సేవలందించారని కొనియాడారు. పేదలకు ఇండ్ల స్థలాలు, గూడు లేని నిరుపేద లకు ఇండ్లు ఇప్పించారన్నా రు. తామంతా ఆయన అడుగు జాడలో నడుస్తూ, తన ఆశయ సాధనకు కృషిషి చేస్తామన్నారు.

## స్కూల్ ప్రారంభనాటికి పాఠ్య పుస్తకాలు అందుబాటలో ఉంటాయి : మండల విద్యాధికారి కస్నానాయక్

మహే శ్వరం,మేజర్‌న్యూస్(మే17): జూన్ 12 స్కూల్ ప్రారంభ నాటికి పాఠ్యపుస్తుకాలు అందబాటులో ఉంటాయని మహేశ్వరం విద్యాధికారి కస్నా నాయక్ తెలిపారు.శనివారం మండల విద్యవనరుల కేంద్రానికి మొదటి విడుతలో భాగంగా 26131 పుస్తుకాలు వచ్చాయి.ఈ సందర్భంగా కస్నా నాయక్ మాట్లాడుతూ..స్కూల్ ప్రారంభవరకు అన్ని పాఠశాలలకు అన్ని పుస్తకాలు అందిస్తామని తెలిపారు.

# నిరుపయోగంగా మారిన ఆట స్థలాన్ని వాడుకలోకి తెండి

## మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ అరుణకు పులిపాటి రాజేశ్ కుమార్ వినతి

చార్మినార్, మేజర్ న్యూస్: బహదూర్పురా నియోజకవర్గం చందూలాల్ బరధారి లోని దూద్ బౌలి వార్డ్ ఆఫీస్ కి ఆనుకొని ఉన్న సాలరే మిల్లత్ సుల్తాన్ సలాహుద్దీన్ ఒవైసి పేరు మీద ఉన్న పిల్లల ఆట స్థలం నిరుపయోగంగా మారిందని వాటిని తిరిగి వాడుకంలోకి తేవాలని ఫలక్ నూమా మున్సిపల్ డివ్యూటీ కమిషనర్ అరుణాను కాంగ్రెస్ నేత వులిపాటి రాజేశ్ కుమార్ విన్నవించారు. ఈ మేరకు డివ్యూటీ కమిషనర్ అరుణకు ఓ వినతి పత్రాన్ని వులిపాటి రాజేశ్ కుమార్ అందజేశారు. ఈ ఆట స్థలాన్ని లక్షల రూపాలతో ఆధునీకరించి ఎంతో సుందరంగా నిర్మించుకున్న ఈ ఆట స్థలాన్ని ఇప్పుడు చెత్త కోండిలా మార్చేశారని ఆయన పేర్కొన్నారు. ఆ స్థలంలోనున్న చెత్త చెదారాన్ని తొలిగించి పిల్లలకి ఈ వేసవి కాలంలో అందుబాటులోకి తేవాలని మునిసిపల్ డివ్యూటీ కమీషనర్ అరుణను హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మీర్ మహమూద్ అలీ ( అలీ షాన్ )తో కలిసి వులిపాటి రాజేశ్ కుమార్ విన్నవించారు.



# గచ్చిబౌలి స్టేడియంలో మిస్ వరల్డ్ సుందరీమణులకు క్రీడా పోటీలు

## పాల్గొన్న 115కి పైగా దేశాల అందాల భామలు





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన ప్రపంచ సుందరీమణులు శనివారం గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన క్రీడల్లో పోటీల్లో అద్భుత ప్రతిభ కనబర్చారు. క్రీడాకారులు తాంగ్ -త మార్షల్ ఆర్ట్స్ , రోలర్ స్కేటింగ్ ప్రదర్శన చేశారు. కాగా, మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ యోగాసనాలు చేశారు. మొత్తం 10 విభాగాలకు చెందిన స్పోర్ట్స్ ఈవెంట్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా విజేతలకు జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మిస్ వరల్డ్ ఫౌండర్ జూలియా మోర్లీ, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, ఎంపీ, బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోనీబాల, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ మల్లారెడ్డి, డైరెక్టర్ ఆఫ్ టూరిజం హనుమంత్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లాతో పాటు మిస్ వరల్డ్ ఫౌండర్ జూలియా మోర్లీ, రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోనీబాల, రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ మల్లారెడ్డి, డైరెక్టర్ ఆఫ్ టూరిజం హనుమంత్ పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికి సహకరించండి...

## కాంగ్రెస్ నాయకులు ఏడు దొడ్ల సురేందర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 17): పట్టణ మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి కలిసి నంది హిల్స్ కాలనీలో ఇంకా మిగిలి ఉన్న అండర్ డ్రైనేజీ రోడ్లు పార్కులో అభివృద్ధి పరచుటకు ఎస్టిమేషన్స్ తయారు చేయించి తగిన నిధులు మంజూరు చేయాలని కోరారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నంది హిల్స్ లో అండర్ డ్రైనేజ్ పనులను పూర్తిచేయాలని ఏడు దొడ్ల సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఫేస్ 1 అసోసియేషన్ అధ్యక్షుడు చల్లా సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి. కృష్ణారెడ్డి మట్టా సత్యనారాయణ గౌడ్ ఫేస్ రెండు అధ్యక్షులు పులిపలుపుల ఆనందం రవీందర్ నాయక్ సురేష్ మిడిల్ కాలనీ ఫౌండర్ సూర్యనారాయణ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి శ్రీనివాసులు కలిసి విజ్ఞాపన పత్రం ఇచ్చారు. దీనికి స్పందిస్తూ చల్లా నరసింహారెడ్డి కాలనీలోని మొత్తం సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# లగ్జరీ కారు స్కోడా కోడియాక్ ఆవిష్కరించిన పీపీఎస్ మోటార్స్,

## స్పోర్టీనెస్ రెండూ సమానంగా ఉండే వాహనం




హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): భారతదేశంలో 25 ఏళ్లుగా, ప్రపంచవ్యాప్తంగా 130 సంవత్సరాలుగా ప్రసిద్ధి చెందిన స్కోడా ఇండియా.. కొత్త తరం కోసం స్కోడా కోడియాక్ వాహనాన్ని ఆవిష్కరించింది. ఇది సరికొత్త తరం 44 ఎస్యూవీ. హైదరాబాద్ కాండాపూర్ లోని పీపీఎస్ మోటార్స్ స్కోడా షోరూంలో దీన్ని ఆవిష్కరించారు. 2025 సంవత్సరం స్కోడా ఆటోకి భారతదేశంలో కొత్త యుగానికి తలుపులు తెరిచింది,ఈ యుగంలో ఇది తన తొలి ఉప-4 ఎమ్ ఎస్యూవీ అయిన కైలాక్ ను విడుదల చేసింది. విశేష రికార్డు ఏడాది కూడా ప్రీమియం పోర్ట్ఫోలియోలో బ్రాండ్ను కొనసాగిస్తుంది. భారతదేశంలో తన కోడియాక్ లగ్జరీ 44 ఎస్యూవీ ఆవిష్కరణతో.. ఇటు భారతదేశంతో పాటు అంతర్జాతీయంగా కూడారెండో తరానికి కొత్త కోడియక్ చేరువైంది. అంతర్జాతీయంగా కూడా ఇది రెండో తరం వాహనం. ఈ సరికొత్త కొడియాక్ కారు లగ్జరీ, రిఫైన్మెంట్, ఆఫ్-రోడ్ సామర్థ్యం, రోడ్డు డైనమిక్స్, ఏడు-సీట్లతో అందుబాటులో ఉంటుంది.ఈ సందర్భంగా స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పీటర్ జానెబా మాట్లాడుతూ, మార్చి లో మేం భారతదేశంలో ఒక నెల అమ్మకాలలో అత్యధికంగా సాధించాం. కైలాక్ను ఆవిష్కరించడం,ఆ తర్వాత కుషాక్, స్లావియాల వల్లే ఇది సాధ్యమైంది. ఈ సంవత్సరం సాధించాలనుకునే అనేక కొత్త రికార్డుల్లో ఇదొకటి. ఉత్పత్తులతో దూకుడుగా వెళ్లాలన్న మా వ్యూహానికి అనుగుణంగా సరికొత్త కోడియాక్ ఆవిష్కరణ తో.. స్కోడా కార్ల విలాసం,సాంకేతిక ముందడుగు తో మా ఉత్పత్తుల శ్రేణి మరో స్థాయికి ఎదిగింది. ఆక్టేవియా, సూపర్బ్గా ఇప్పుడు కోడియాక్ కూడా మాకు ఒక వారసత్వ పేరుగా అభివృఎద్ధి చెందింది. నగరాల్లోని రోడ్లతో పాటు ఎలాంటి భూభాగం మీదైనా వెళ్లగలిగే అద్భుతమైన రికార్డు, హ్యాండ్లింగ్ను ఇది అందిస్తుందని చెప్పారు.కారు ఆవిష్కరణను పురస్కరించుకుని పీపీఎస్ మోటార్స్ ఎండీ రాజీవ్ సంఘ్వీ మాట్లాడుతూ ,స్కోడా సంస్థ నుంచి అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న ప్రీమియం ఎస్యూవీ సరికొత్త స్కోడా కోడియాక్ను పరిచయం చేస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది. అసాధారణ డ్రైవింగ్ అనుభవాన్ని ఇచ్చేలా రూపొందిన ఈ కొత్త కోడియాక్లో అత్యాధునిక టెక్నాలజీ, ప్రీమియం ఫీచర్లు, బోల్డ్, డైనమిక్ డిజైన్.. అన్నీ ఉన్నాయి. ఈ ఆవిష్కరణతో ప్రీమియం ఎస్యూవీ సెగ్మెంటులో పీపీఎస్ స్కోడా స్థానం మరింత బలోపేతం అవుతుందనే విశ్వాసం ఉంది. కొత్త కోడియక్కు ఇప్పటికే లభిస్తున్న ఆదరణ మాకెంతో ప్రోత్సాహకరంగా ఉంది. మా కస్టమర్లు మా మీద ఉంచిన విశ్వాసానికి, ఈ అద్భుతమైన స్పందనకు ఎప్పటికీ వారికి కృఎతజ్ఞులుగానే ఉంటాము అన్నారు.

# విజేతలకు బహుమతుల ప్రదానం







హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర అవోప మహిళా విభాగ్ ఆధ్వర్యంలో పద్మ రాగ గ్రూప్ ఆఫ్ హోటల్స్ కే బి హెచ్ బి లో మహిళా విభాగం అధ్యక్షురాలు శిల్ప ఆధ్వర్యంలో వేద ఆశీర్వాదం, పాదపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రచార కమిటీ కోకన్వీనర్ ఉప్పర శ్రీనివాసు గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ ఆటల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆవోపా స్టేట్ ప్రెసిడెంట్ మల్లిపెద్ది శంకర్, ఆర్గనైజర్ కార్యదర్శి కట్ట రవికుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# హై బీపీ పట్ల అప్రమత్తంగా ఉండాలి

- కార్డియాలజిస్ట్ డాక్టర్ శశాంక
- హైబీపీ పట్ల అవగాహన పరచడం అభినందనీయం
- అశ్వీత సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు నాదెండ్ల పాపారావు

కూకట్ పల్లి, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ ఐబీపీ పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ శశాంక సూచించారు. శనివారం రేవు అంతర్జాతీయ హైపర్ టెన్షన్ దినోత్సవం సందర్భంగా అశ్వీత సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ హోలీ స్టిక్ ఆసుపత్రి నిజాంపేట సహకారంతో అవగాహన, నివారణ, వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కార్డియాలజిస్టు డాక్టర్ సూరపనేని శశాంక్ వివర్నాత్మక వివరణత్మక ప్రసంగం చేశారు. హైబీపీ వ్యాధి గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వ్యాధి యొక్క వివిధ దశలు, అవలంబించాల్సిన అంశాలతో పాటు ఆహారపు అలవాట్లు, చేయవలసిన వ్యాయామం, వివరాలు కూలంకుషంగా తెలియజేశారు, ఈ సందర్భంగా హాజరైన ఔత్సాహిక రోగులకు ప్రశ్నలకు నివృఎత్తి చేశారు, అశ్వీత సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ పాపారావు మాట్లాడుతూ అశ్వీత సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన హైబీపీ అవగాహన సదస్సులో పూర్తి వివరాలను కూలంకుషంగా వివరించిన డాక్టర్ శశాంక్ ను అభినందించారు. తమకు పూర్తి సహకారం అందించిన శ్రీ శ్రీ హోలీ స్టిక్ ఆసుపత్రి నిజాంపేట యాజమాన్యానికి ప్రత్యేక




ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా అశ్వీత సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతుందని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో అశ్వీత సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఇన్చార్జి సెక్రటరీ పి కృఎష్ణ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాదయాత్ర..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : బోలకపూర్ డివిజన్ బారాస పార్టీ అధ్యక్షుడు వై శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పై వాటర్ వర్క్స్. జిహెచ్ఎంసి అధికారుల తో కలిసి ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠాగోపాల్ ఆధ్వర్యంలో రంగా నగర్, పాడి మజీద్, గుల్షన్ నగర్, బొంతల బస్తి, బంగ్లాదేశ్ మార్కెట్, ఇందిరానగర్ 2 %అ౦% వెంచర్, ప్రజా పాదయాత్ర నిర్వహించారు. వివిధ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో యువ నాయకుడు ముఠా జయసింహ, ముచ్చకుర్తి ప్రభాకర్, శంకర్ గౌడ్, రహీం భాయ్, మక్బూల్, జబ్బార్, చాంద్ పాషా, కృష్ణ, ఉమాకాంత్, ఎల్లేష్, కళ్యాణ్, ప్రవీణ్, నవీన్, సుమన్, హాజీ భాష, షకీల్, గోవిందరాజ్, అధికారులు జిహెచ్ఎంసి డి ఈ సన్నీ, వాటర్ వర్క్స్ మేనేజర్ శ్రీధర్, వర్క్ ఇన్స్పెక్టర్ దాసు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# ,'తిరంగా ర్యాలీ'లో పాల్గొన్న... మల్కాజిగిరి బీజేపీ నేతలు

## 'ఆపరేషన్ సింధూర్' తో..భారత్ సత్తా ప్రపంచానికి చాటాం: వీకే మహేష్ ముదిరాజ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: 'ఆపరేషన్ సింధూర్' విజయ వంతమైన నేపథ్యంలో భారత సైనికులకు మద్ధతుగా శనివారం బీజేపీ ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ వద్ద నిర్వహిం చిన 'తిరంగా యాత్ర'లో మల్కాజి గిరికి చెందిన బీజేపీ నాయకులు పాల్గొన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఆదేశాల మేరకు తామం తా 'తిరంగ యాత్ర'లో పాల్గొన్నామని బీజేపీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీకే మహేష్ ముదిరాజ్ మాట్లాడుతూ... కాశ్మీర్ లోని పహల్గామ్ లో హిందువులపై ఉగ్రవాదులు జరిపిన దాడి, భారత ఆత్మపై జరిగిన దాడి అన్నారు. ఉగ్రవాదులను పెంచి పోషిస్తూ, హిందువుల ప్రాణాలు తీస్తున్న దాయాది దేశం పాకిస్థాన్ కు భారత్ సైనికులు తగిన గుణపాఠం చెప్పారని ఆయన కొనియాడా రు. మళ్ళీ ఈ సారి ఉగ్రవాదులు దాడి చేస్తే పాకిస్థాన్ పై, భారత్ ప్రత్యక్ష యుద్ధం చేస్తుం దని ప్రధానమంత్రి నరేంద్రమోదీ హెచ్చరిక, భారత దేశంపైన, ఇక్కడి ప్రజలపై ఆయన కున్న ప్రేమను చాటి చెప్పిందన్నారు. 'ఆపరేష న్ సింధూర్ లో భాగంగా భారత్ ఆర్మీ, పాకిస్తాన్ కు, చుక్కలు చూపించిందని, మరో మారు భారత్ సత్తా ప్రపంచానికి చాటి చెప్పిం దని



బీజేపీ సీనియర్ నాయకులు మేకల మోహన్ యాదవ్, ధనుంజయ, మడిపడిగ జగధీష్ గౌడ్ , వెంకటేష్ ముదిరాజ్ అన్నారు



# శ్రీ ఆంజనేయ స్వామి పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలోని హనుమాన్ దేవస్థానంలో శనివారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కుమారుని హనుమాన్ మాల దారణ స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ శ్రీ ఆంజనేయ స్వామివారి పూజలో పాల్గొన్నారు. అనంతరం కూన శ్రీశై లం గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ హనుమాన్ మాలధారణలో ఉన్న స్వాపుులతో కలిసి శ్రీశ్రీ ఆంజనేయ స్వామి వారికి పాలాభిషేకం, పూలహారాలు స్వా ముల భజన మంత్రాల మధ్య ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలధారణ స్వాములు, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.